తెలుగు వర్ణం

కొన్ని ప్రక్రియలు

సి. రామచంద్రరావు

ప్రచురణ :
చందన ఎడ్యుకేషనల్ పబ్లిషర్స్,
హైదరాబాదు-500 045.

సి. రామచంద్రరావు

ప్రచురణ :
చందన ఎడ్యుకేషనల్ పబ్లిషర్స్,
హైదరాబాదు-500 045.

TELUGU WARNAM konni prakriyalu
by C Ramachandra Rao,
Head Dept of Language Planning and Modernization
Telugu University Hyderabad 500 007

ప్రతులు 1000

ప్రథమ ముద్రణ :
1992 జూన్

© రచయిత

ముఖచిత్రం శ్రీ జి. వి. అమరేశ్వరరావు

వెల : 15 రూ లు

తెలుగు విశ్వవిద్యాలయం ఆర్థిక సహాయంతో ముద్రితం

ప్రతులకు :
చందన ఎడ్యుకేషనల్ పబ్లిషర్స్
ప్లాట్ నెం 11 వుమెన్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ
యూసఫ్‌గూడ హైదరాబాదు-500 045

ముద్రణ :
పద్మావతీ ఆర్ట్ ప్రింటర్స్
1-1-517/B/1 న్యూ బాకారం
గాంధీనగర్ హైదరాబాద్-500 380.
ఫోన్ : 611413

అంకితం

అరవయ్యో పడిలో

అడుగిడిన

ఆత్మీయులు

'ఖూరా'

అంటే

ఖూదరాజు రాధాకృష్ణ గారికి

కృతజ్ఞతలు

అసలు వ్యాసాల రచనకు ప్రేరణగా నిలిచిన ఆచార్య చేకూరి రామారావు గారికి,

నా వ్యాసాలను ప్రచురించిన తెలుగు అకాడమి వారి తెలుగు వ్రతికా సంపాదకులకూ,

ఈ ప్రచురణకు ఆర్థిక సహాయం అందించిన తెలుగు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు ఆచార్య సి నారాయణరెడ్డి గారికి

ముఖ వ్రతం వేసిన శ్రీ జి వి అమరేశ్వరరావుకూ

పుస్తకాన్ని సకాలంలో చక్కగా ముద్రించి పెట్టిన శ్రీ పి శ్రీనివాస్ గౌడ్ గారికీ

రచనా వ్యాసంగంలో తోడూనీడగా నిలిచిన మా ఆవిడ అరుణకూ, కృతజ్ఞతలు.

విషయసూచిక

1.	ఉత్పాదక వర్ణశాస్త్రం	....	1
2.	తెలుగు బహువచనం	....	9
3.	తెలుగు బహువచనం × తెలుగు బహువచన ప్రత్యయములు	....	21
4.	ఇంకోసారి తెలుగు బహువచనం	....	31
5.	తెలుగులో స్వరసమీకరణం	....	50
6.	తెలుగులో హల్మధ్యస్వరలోపం	..	61

ఉత్పాదక వర్ణశాస్త్రం

భాషాధ్వనులు మామూలు ధ్వనులవంటివి కావు. అవి భాషాంతర్గత నిర్మాణాన్ని ప్రతిబింబిస్తాయి జటిలమైన అమూర్త సూత్రాల ప్రవర్తన కనుగుణంగా భాషాధ్వనులు ఉచ్చారణ స్థాయిలో ఉంటాయి. అందుకే భాషాధ్వనులు సాధారణ భాషాశాస్త్ర అవగాహనకు దోహద పడతాయి.

ఉచ్చారణావయవాలతో మానవులు పలకగలిగిన ధ్వనులన్నీ కూడా 'ధ్వనిశాస్త్రం'లో భాగం అవుతాయి అయితే వీటిలో భాషలకు మాత్రమే పరిమితమైన ధ్వనులను 'భాషాధ్వని శాస్త్రం' వివరిస్తుంది. ప్రపంచ భాషల నిర్మాణంలో ధ్వనుల ఉపయోగం, ఎంపికల గురించిన అధ్యయనమంతా 'వర్ణశాస్త్రం' అవుతుంది.

ప్రాచీన వైయాకరణుల నుంచి ఆధునిక భాషా శాస్త్రవేత్తల దాకా వర్ణశాస్త్రాన్ని అనేక విధాలుగా, అనేక మార్గాలలో పరిశీలించారు. అయితే ఈ శతాబ్ది ద్వితీయార్ధంలో 'ఉత్పాదక వ్యాకరణం'లో భాగంగా 'ఉత్పాదక వర్ణశాస్త్రాన్ని' స్పష్టమయిన భాషాదార సామాగ్రితో అవగాహన చేసుకోటానికి, వివరించటానికీ ప్రయత్నం జరిగింది. భాషాస్వభావాన్ని, స్వరూపాన్ని, స్వతస్సిద్ధ లక్షణాలనూ తెలుసుకోటానికి చేసే ప్రయత్నంలో భాగంగా ఉత్పాదక వ్యాకరణం ఆవిర్భవించింది. యాదృచ్ఛిక భాషాలక్షణాలను వివరిస్తుంది. వీటికి,

స్వతస్సిద్ధ లక్షణాలకూ ఉన్న భేదాలను సూచిస్తుంది. తెలుగులో 'వాడు వచ్చాడు' అనే వాక్యంలో 'వచ్చు' క్రియారూపం భూతకాలంలో ఉంది. 'వాడు రాలేదు'లో భూతకాల వ్యతిరేక క్రియారూపం 'రా.' కొన్ని సందర్భాల్లో వచ్చు', మరికొన్నిటిలో 'రా' రూపం రావట మనేది యాదృచ్ఛిక భాషా లక్షణానికి ఒక ఉదాహరణ. కర్తృ వచనాన్నానుసరించి కాలాన్నిబట్టి క్రియా పదంలో కలిగేమార్పులు స్వతస్సిద్ధ భాషాలక్షణాలు. ఈ విధంగా భాషాతత్వాన్ని తెలుసు కోవటమే ఉత్పాదక వ్యాకరణం పరమలక్ష్యం.

దీనికి తోడు అసలు 'తెలుగు' అంటే ఏమిటి? ఇంగ్లీషంటే ఏమిటి? వంటి ప్రశ్నలకు సమాధానాలను తెలుసుకోటానికి కూడా ఉత్పాదక వ్యాకరణంలో ప్రయత్నం జరుగుతుంది. మరికొన్ని ప్రశ్నలకు లభించే జవాబులనుబట్టి దీని సమాధానం ఉంటుంది. మాట్లాడే సామర్థ్యం భాషా వ్యవహర్తలకు ఏ విధంగా అలవడు తుంది? ఏనాడూ వినని వాక్యాలను ఏ విధంగా నిర్మించగలుగు తున్నారు? అర్థం చేసుకోగలుగుతున్నారు? ఈ సామర్థ్యం కలగటా నికి వ్యవహర్తలకు తెలిసిన భాషాజ్ఞానం ఏమిటి? అంటే లెక్క-లేనన్ని వాక్యాలను, అంతకు ముందెన్నడూ వినని వాటిని మాట్లాడ గలిగిన వ్యవహర్తల భాషాజ్ఞానమే అన్నిటికన్నా ప్రధానమైనది. అయితే ఇది కంఠస్థం చెయ్యటంవల్లనో, జ్ఞాపకముంచుకోవటంవల్లనో సాధ్య మయే పనికాదు. అంటే భాషావ్యవహర్తకు అనంత వాక్యప్రయోగ సామర్థ్యానికి ఉపకరించే భాషాపరపూర్వానుభవం వల్ల సంక్రమించే శబ్ద సమాచారాన్నీ, నిర్మాణసూత్రాలనూ భాషావేత్తలు వివరించ గలగాలి.

అర్థవంతమైన కనిష్ఠసబ్ద భాగాలు - పదాంశాలు - వాక్య నిర్మాణంలో ప్రధాన పాత్ర వహిస్తాయి. వీటితోనే పదాలు, పద బంధాలు వాక్యాలు ఏర్పడతాయి ఇల్లు కొట్టు, తరువాత మొద లైన నైఘంటిక పదాలూ '-ళు - అడం - తా' వంటి వ్యాకరణ సంబంధి శబ్దాలూ పదాంశాలవుతాయి. అంటే వాక్యంలో అర్థవంత మైన కనిష్ఠ శబ్దాలు పదాంశాలు వ్యవహర్తల అనంత వాక్య నిర్మా ణానికి ఇవి పునాదిరాళ్ళు. పరిమితమైన పదాంశాలతో, సూత్రాలతో అనంత వాక్య నిర్మాణం సాధ్యపడుతుంది.

వ్యవహర్త జ్ఞాపక ముంచుకోవలసిన పరిమిత పదాంశాల గురించీ, వాటి మీద ప్రయోగించే పరిమిత సూత్రాల గురించీ తెలుసు కోవడమే ఉత్పాదక వ్యాకరణం ప్రధాన లక్ష్యం వ్యవహర్త ప్రత్యే కంగా జ్ఞాపకముంచుకోవలసిన పదాంశ పట్టికను 'శబ్ద నిఘంటువు (lexicon) అంటారు. ఇందులో పదాంశానికి సంబంధించి - 'వాక్య అర్థ, వర్ణ' - సమస్తవిషయాలుంటాయి వీచు క్రియ ఆకర్మక మనీ, నిర్జీవ కర్తృపదంలో మాత్రమే ఉంటుందనీ వ్యవహర్త 'శబ్ద నిఘంటువు'లో నిబిడీకృతమై ఉంటుంది.

పదాంశాలను మాత్రమే జ్ఞాపకముంచుకోవటం వల్ల ఆటో మేటిగ్గా వాక్యనిర్మాణం సాధ్యంగాదనే సంగతి తెలిసిందే. వాక్య నిర్మాణంలో పదాంశాలు క్రమపద్ధతిలో ఉంటాయి. అంటే వాక్య నిర్మాణ సూత్రాల అస్తిత్వం అవసరమని తేలుతుంది. ఉత్పాదక వ్యాకరణ శాస్త్ర ప్రతిపాదకుడు నాం చామ్ స్కీ వాక్యనిర్మాణ

సూత్రాలను రెండుతరాలుగా పేర్కొన్నాడు ఒకటి పదబంధసూత్రాలు (Phrase - stuctur rules), రెండు పరివర్తన సూత్రాలు (transformation rules)

పదబంధ సూత్రాలు మౌలికమైనవి. వ్యాకరణ సంబంధాలను క్రమబద్ధంగా, కచ్చితంగా సూచిస్తాయి. వీటిని చెట్టు బొమ్మల సహాయంతో అర్థం చేసుకోవచ్చు. తెలుగు పదబంధ సూత్రాలను కింది విధంగా స్థూలంగా సూచించవచ్చు:

1. వాక్యం → నామబంధం + (ఆఖ్యాతబంధం) క్రియాబంధం
2. క్రియాబంధం → నామం + క్రియ
3 ఆఖ్యాత బంధం → నామం (విశేషణం)
4 నామబంధం → నామం
5



6



చెట్టు బొమ్మల చివర సూచించిన పదబంధాల స్థానాల్లో వ్యవహర్త శబ్ద నిఘంటువునుంచి పదాంశాలను చొప్పించి వాక్యనిర్మాణం చేస్తాడు. శబ్దనిఘంటువు'లోని ఆరోపాల గురించిన వివరాలు ఉదాహరణ ప్రాయంగా కింది విధంగా గమనించవచ్చు.

7 చందన : నామ(వాచక)ం వచనం స్త్రీ లింగం. . వ్యాకరణాంశాలు
స్త్రీ అర్థవిషయాలు
[candana] ఉచ్చారణా విశేషాలు

పుస్తకం నామ(వాచక)ం వచనం
అప్రాణి
[pustakaalu]

చదివింది క్రియ సకర్మకం
బౌతికం ....
[cadiwindi]

పదాంశాలకు సంబంధించి మొదటి వరస వ్యాకరణాంశాలనూ రెండో వరస అర్థసంబంధ విషయాలనూ, మూడో వరస ఉచ్చారణమూ తెలియజేస్తున్నాయి. వాక్యాల గుప్త నిర్మాణం చెట్టుబొమ్మలో సూచితమవుతుంది. మాట్లాడే (రాసే) వ్యక్త నిర్మాణంకన్నా అనేక విధాల భిన్నంగా ఉంటుంది కాబట్టి దీన్ని గుప్త నిర్మాణం అంటారు

మౌలికాంశాలతో ఏర్పడిన గుప్త నిర్మాణం మీద పరివర్తన నియమాలు అనువర్తిస్తాయి. వీటినే పరివర్తన సూత్రాలు' అంటారు. పరివర్తన సూత్రాలు గుప్త నిర్మాణంలో పేర్కొన్న పదాంశాల క్రమాన్ని మార్చవచ్చు; తొలగించవచ్చు. చేర్చవచ్చు. 'రా అనే

ఏకపదవాక్యంలో మధ్యమపురుష ఏకవచన సర్వనామం 'నువ్వు'ను తొలగించటాన్ని ఒక ఉదాహరణగా చెప్పుకోవచ్చు. పరివర్తన సూత్రాలు ప్రవర్తిల్లిన తరవాత 'వ్యక్త నిర్మాణం' వస్తుంది అంటే నువ్వురా' గుప్త నిర్మాణం 'రా వ్యక్త నిర్మాణం.

అర్థబోధన, అనిర్దిత వాక్య నిర్మాణ సామర్థ్యం భాషాశాస్త్ర ప్రయోజనం గాబట్టి 'అర్థ విజ్ఞానం ఉచ్చారణ' అనే రెండు విషయాలను కూడా పరివర్తన భాషా శాస్త్రంలో పరిశీలించవలసి ఉంది. అభిప్రాయ భేదాలున్నప్పటికీ, అర్థజ్ఞానం గుప్త నిర్మాణంతో ముడిపడి ఉంటుంది వ్యక్త నిర్మాణం మీద వర్ణ సూత్రాలు ప్రవర్తిల్లిన తరవాత వాక్యోచ్చారణా రూపం వస్తుంది. ఉత్పాదక వ్యాకరణాన్ని మొత్తంగా కింది బొమ్మలో సూచించవచ్చు.



వాక్యోచ్చారణ చాలావరకు అవిచ్ఛినంగా ఉంటుంది. ధ్వనులను విడివిడిగా పలకం ఒక ధ్వనిని పూర్తిగా ఉచ్చరింపంముందే రెండో ధ్వని ఉచ్చారణ ప్రారంభమవుతుంది అందువల్ల ఒక ధ్వని ప్రభావం రెండో ధ్వనిమీద పడుతుంది అయినప్పటికీ భాషీయులు ధ్వనులను విడివిగానే భావిస్తారు గుర్తిస్తారు.

భాషాధ్వనులు పలికే పద్ధతులనూ భౌతిక లక్షణాలనూ వివరించేది ధ్వని శాస్త్రం. అర్థ ప్రసారంలో విలక్షణ పాత్ర వహించే భాషాధ్వనుల నిర్మాణ వ్యవస్థనూ ప్రయోజన పద్ధతులనూ అధ్యయనం చేసేది ఎర్ణశాస్త్రం. విలక్షణ భాషా ధ్వనులకు సంబంధించి మాతృభాషీయులకు మానసికాభిప్రాయాలు కూడా ఉంటాయి

అందువల్ల ఏ భాషనైనా ధ్వని స్థాయిలోనూ, వర్ణస్థాయిలోనూ రెండు విధాలుగా విశ్లేషించవచ్చు. ధ్వని విధేయ స్థాయిని ప్రాకెట్లు [... .....]తోనూ, వర్ణవిధేయ స్థాయిని గీతల / .. ... / తోనూ సూచిస్తారు.

వర్ణస్థాయి రూపాలను వర్ణసూత్రాలు ధ్వని స్థాయి రూపాలుగా మారుస్తాయి ఉదాహరణకు 'గది+లు→గదు-లు'లో బహువచన ప్రత్యయ ఉకారాన్ననుసరించి పదాదేతర ఇవర్ణం ఉకారమవుతుంది. ఇ→ఉ/వ్యం—+వ్యం.ఉ. అంటే వర్ణసూత్రాల వల్ల పదాంశాల్లో కలిగే మార్పులను పసిగట్టవచ్చు.

వర్ణాలు కొన్ని గ్రూపులుగా ఒకే రకంగా ప్రవర్తిస్తాయి. ఈ ప్రవర్తనను విశ్లేషించడానికీ, సహజ భాషా లక్షణాలను క్రోడీకరించ

డానికి వర్ణాలకు ఐదులుగా వర్ణాంశా (features)లను ఉద్భాక వర్ణ శాస్త్రంలో ప్రధానంగా తీసుకున్నారు. తెలుగులో ప-బ' రెండూ వర్ణాలే. రెండూ ఉభయోష్ఠ్యాలే. రెండూ స్పర్శాలే. అయితే ఈ రెంటికి భేదాన్ని కలిగించేది శ్వాస/నాద పరమైన అంశం మాత్రమే. అంటే ఇదే అర్థ భేదాన్ని కూడా కలిగించ గలుగుతోందన్నమాట. అర్థ భేదాన్ని కలిగించ గలిగిన విలక్షణ ధ్వనులను వర్ణాంశాలంటారు.

నాదతంత్రుల కదలికవల్ల నాదత్వం కలుగుతుంది. అవి పక్కకు తప్పుకొని కదలకపోవటం వల్ల శ్వాసధ్వనులు ఉత్పన్న మవుతాయి. నాదత్వం వల్ల 'బ' వర్ణమైతే, నాదత్వరహితం కావటం వల్ల 'ప' వర్ణమవుతుంది. నాదాంశాన్ని +గుర్తుతో ఉన్నట్టుగానూ,— గుర్తుతో లేనట్టుగానూ గుర్తిస్తారు. ప్రస్తుత వ్యాసాల్లో స్థూలంగా ఈ పద్ధతులనే అనుసరించాను.

తెలుగు బహువచనం

తెలుగు బహువచన రూపాలను ప్రాచీన వ్యాకర్తలూ ఆధునిక వ్యాకర్తలూ సాధించినారు. అయితే ప్రాచీన వ్యాకర్తలు కావ్యభాషను వ్యాకరిస్తే ఆధునిక భాషాశాస్త్రవేత్తలు వ్యాకరించింది ఆధునిక వ్యవహార భాష ఈ వ్యాసంలో వ్యాకరించిది ఆధునిక వ్యవహారభాష ఐనప్పటికీ ప్రాచీన ఆధునిక వ్యాకర్తలు చెప్పినదానికి భిన్నంగా కొంత చెప్పవలసి వస్తుంది సర్వనామాలనూ తత్సమ తద్భవాలనూ, అన్యదేశ్యాలనూ (Borrowed items) ఇంకా వివిధ మాండలికాలను పరిశీలనలోకి తీసుకోలేదు

తెలుగులో అచ్చులను స్థానకరణ ప్రయత్నాలనుబట్టి కింది విధంగా సూచించవచ్చు **దీర్ఘాచ్చులు బర్లాలు**

హ్రస్వాలు

ఇ	ఉ	ఉచ్చస్వరము (సంవృతాచ్చులు)
ఎ	ఒ	మధ్యస్వరము
అ		నిమ్నస్వరము

తెలుగులో నామాలను అజంతాలు హలంతాలు అని విభజింప వచ్చు. అజంతనామాలన్నీ హ్రస్వాచ్చులతో మాత్రమే ఉన్నై. తెలుగులో కనిపించే దీర్ఘ స్వరాంతనామాలన్నీ ఇతర భాషలనుంచి చేరినవే హ్రస్వోచ్చ స్వరాంతేతర నామాలకు బహువచన ప్రత్యయం చేరినపుడు మార్పేదీ ఉరxxx ,కారాంత నామాలు కూడా తెలుగులో

లేవు) ఉదాహరణకు సుత్తె (ఏ వ.), సుత్తెలు (బ.వ.), కొలత (ఏ.వ.), కొలతలు (బ వ), మిడత (ఏ.వ.) మిడతలు (బ వ.) ఇట్లాగే ఇతర భాషలనుంచి వచ్చిన దీర్ఘస్వరాంత నామాలకు బహు వచన ప్రత్యయం చేరినపుడు మార్పేమీ జరగదు

ఉదాహరణకు :

ఏకవచనం	బహువచనం
స్త్రీ	స్త్రీ-లు
పకోడీ	పకోడీ-లు
రిక్షా	రిక్షా-లు

పై రెండు చోట్లా బహువచన ప్రత్యయంలో జరిగే మార్పును ముందు ముందు చెప్పుకోవచ్చు

తెలుగులో బహువచన రూప నిష్పత్తి లో రామారావు (1970) సంధిని గురించిన చర్చలో కింది ఉదాహరణల్లో బేసి ఉదాహరణల్లో పూర్వసంధి బలీయం, సరి ఉదాహరణల్లో పరసంధి బలీయం అని చెబుతూ ఆ నియమాలను సూత్ర పద్ధతిలో ఎట్లా చేర్చ వలెనో తెలియక పోవటంవల్ల అది కుదరలేదు అంటారు.

(1)కోటు+లు+లేవు→కోట్లు లేవు
(2) కోట+లు+లేవు →కోటల్లేవు
(3) గుడ్డు+లు+లేవు →గుడ్లు లేవు
(4) గుడ్డ+లు+లేవు→గుడ్డ ల్లేవు,

ఈ వ్యాసంలో చెప్పే సూత్రాలే ఈ సమస్యకి సమాధానము.

బహువచన ప్రత్యయం :

లు వర్ణంబు బహువచనంబు (బాల. తత్సమ. 12) అని చిన్నయసూరి ఆధునిక భాషాశాస్త్రవేత్తలు దీన్నే ఒరవడిగా తీసుకొని తెలుగులో బహువచన రూపాలను సాధించటానికి ప్రయత్నించినారు. ఈ బహువచన ప్రత్యయం విషయంలో ప్రాచీనవ్యాకర్తలకు ఆధునిక వ్యాకర్తలకూ ఇంతవరకూ విప్రతిపత్తిలేదు. కాకపోతే ఆధునిక భాషాశాస్త్ర పరిధిలో సమగ్రతనీ సంపూర్ణతనీ ఆధునిక వ్యవహార భాషనీ దృష్టిలో పెట్టుకొని ఆధునిక వ్యాకర్తలు కొన్ని కొత్త విషయాలు చెప్పారు. కింది ఉదాహరణలను పరిశీలిస్తే పై సూత్రాన్ని ఎందుకు కాదనవలసి వస్తుందో తెలుస్తుంది

ఏకవచనం	బహువచనం
పులి	పులు-లు
పిడికిలి	పిడికి-ళ్ళు
కాలు	కాళ్ళు

పై ఉదాహరణల్లో 'పులులు బహువచన రూపాన్ని సాధించటానికి రామారావు స్వరసమీకరణ సూత్రాన్ని పేర్కొన్నారు. దీనిచే 'పులి+లు -•పులు-లు' ఔతుంది. ఇంకా ఇదంతమై, ద్విమాత్రాధిక సంఖ్యాక శబ్దాల్లో స్వర పూర్వకమై ఉపధావర్ణంగా వచ్చిన ల కారం కూడ ళ కార మవుతుంది అనే సూత్రంవల్ల పిడికిలి+లు →పిడికిళి+లు అవుతుంది అయితే ఇక్కడ గమనించాల్సింది ఒకటుంది మూలరూపం 'పిడికిలి'లో గాని ప్రత్యయం లు'లో గానీ మూర్ధన్యతలేదు ద్విమాత్రాధిక సంఖ్యకు మూర్ధత్వానికి సంబంధం కల్పించటం ఎట్లా కుదురుతుంది? ఇవి ఆధునిక భాషాశాస్త్ర పరిధిలో

పరిశీలించాల్సినవే. స్వర సమీకరణంవల్ల పిడికిళి+లు → పిడికిళ్ళు+లు అవుతుంది. ఉత్వలోపంవల్ల పిడికిళ్ళు' వస్తుంది కాలు తీసుకుంటే స్వరరూపకమై ఉదంతమైన చివరి 'ల కారం 'ళ కారమవుతుంది అనే సూత్రంవల్ల 'కాళ్ళు గా మారి, స్వరలోప సూత్రంవల్ల కాళ్ళు ఆవుతుంది. దీనిలోనైనా మూర్ధన్యత ఎక్కడిది? మొత్తం మీద రామారావు బహువచన ప్రత్యయాన్ని స్థిరంగా (చాలా మటుకు) ఉంచి, మూలరూపా (ఏకవచన రూపాల)లలో మార్పులను పేర్కొన్నారు లు-ని బహువచన ప్రత్యయంగా తీసుకోవటంవల్ల వచ్చే అసాధురూపాలను నిరోధించడానికి తన వ్యాసంలో :

I బహువచన రూపసాధనలో సూత్రాలన్నిటిని పదాంశ విధేయ సూత్రాలని, వర్ణవిధేయ సూత్రాలనీ రెండు వర్గాలుగా విభజించాల్సి వచ్చింది

II మూలరూపంలోనూ, ప్రత్యయంలోనూ లేని మూర్ధన్యత్వాన్ని బహువచన రూపంలో చూపించాల్సి వచ్చింది.

III మాత్రా సంఖ్యకు మూర్ధన్యత్వానికి సంబంధం కల్పించాల్సి వచ్చింది

IV ఇంతకుముందే పేర్కొన్నట్టు పూర్వపరసంధుల బలాబలాలు పరిశీలించటానికి అవకాశం తక్కువ

వీటన్నిటిని దృష్టిలో ఉంచుకొన్నట్టయితే, తెలుగు బహువచనం గురించి ఆలోచించాల్సిన అవసరం అవకాశం ఎంతైనా కలుగుతుంది. తత్ఫలితంగా "ఋవర్ణంబు బహువచనంబు" అని చెప్పకోవాలి,

చెప్పబోయే సూత్రాలు

ఆన్నీ వర్ణ విధేయ సూత్రాలు మూలాధార రూపం (Underlying form) మనకు కావలసిన రూపాలను సాధించటానికి మూలం. ఉదాహరణకు :

మూలాధార రూపం	ఏకవచనం	బహువచనం
పిడికిళ్	పిడికిలి	పిడికిళ్ళు

మూలాధార రూపం నుంచి ఏకవచన రూపం సాధించటానికి రెండచ్చుల నడుమ అలఘు లకారం లఘు లకారం అవుతుంది అనే సూత్రము అవసరము. దీనివల్ల 'పిడిక్ ఇళ్ + ఇ' అనే మూలాధార రూపంలో ఇకారాల నడుమ ళ్' 'ల్' గా మారి, పిడిక్ ఇల్ ఇ→ పిడికిలి అనే ఏకవచన రూపం వస్తుంది మూలాధారరూపానికి బహువచన ప్రత్యయం చేరటంవల్ల బహువచన రూపం ఏర్పడుతుంది. రెండు మూర్ధన్య వర్ణాల మధ్య ఉచ్చస్వరం లోపిస్తుంది అనే సూత్రంవల్ల పిడిక్ ఇళ్ ఇ + ళ్ ఉ లో ఇ వర్ణం లోపించి, పిడిక్ ఇళ్ + ళ్ ఉ→పిడికిళ్ళు అవుతుంది అంటే మూలాధారరూపం నుంచే ఏక బహువచన రూపాలను సాధించటం జరిగింది. కొన్ని నామాలకు మూలాధార ఏకవచన రూపం ఒకటే కావచ్చు. అదీగాక ఒక నామానికి ఒకటికి మించి కూడా మూలాధార రూపాలు ఉండొచ్చు.

A	మూ రూ.	ఏ రూ.	బ వ
⌐ ¬	⟋ /కను/	[కను]	[కనులు]
⌐ కణ్ ¬	— /కన్ను/	[కన్ను]	[కన్నులు]
⌊ ⌋	⟍ /కణ్డ్/	—	[కండ్లు], [కళ్ళు]

⌈ ⌉	/ముల్/	[ములు]	[ముళ్ళు]
⌊ ⌋	—/ముల్ల్/	[ముల్లు]	[ముళ్ళు]
⌊ ⌋	\/ముండ్/	—	[ముండ్లు], [ముళ్ళు]

పై ఉదాహరణ నుంచి రెండు సూత్రాలు అవసరమవుతవి. ఒకటి · 'రెండచ్చుల నడుమ అలఘు లకారం లఘు లకారంగా మారుతుంది ఈ సూత్రంవల్ల 'కను+ఱు →కను-లు అవుతుంది. అదే విధంగా 'కన్ను మూలాధార రూపం నుంచి కన్నులు' రూపం సాధించవచ్చు ఇక మూడో మూలాధార రూపంనుంచి బహువచన రూపాలు సాధించాలి అలఘు లకారపూర్వమందున్న డ కార 'న' కారాలు అలఘు లకారంగా మారతై అనే సూత్రంవల్ల కన్డ్+ ఱు⟹కన్ల్+ఱు →కళ్ళు' అవుతుంది చివరి బహువచన రూప సాధనకు వ్యంజనం ముందున్న ద్విరుక్త వ్యంజనం అద్విరుక్తమౌతుంది అనేది కూడా అవసరము రెండో సూత్రం వికల్పము. అంచేత ఆ సూత్రం నిర్దేశించిన కార్యం జరగవచ్చు, జరక్క-పోవచ్చు. జరక్క-పోవటంవల్ల 'కండ్లు రూపం ఏర్పడగా, జరగటంవల్ల 'కళ్ళు' రూపం వస్తుంది. పై సూత్రాల్ని కింది విధంగా సూచించవచ్చు

సూ-1. ళ్ →ల్ /అ—అ

సూ-2. ణ్డ్ →ళ్ /—ఱు

సూ-3. హ $_1$ హ $_2$ హ $_3$ →హ $_2$ హ $_3$ హ $_1$=హ $_2$ అయితే.

B.	మూ.రూ.	ఏ వ.	బ.వ.
	/వేర్/	[వేరు]	[వేళ్ళు]
	/గోర్/	[గోరు]	[గోళ్ళు]

మూలాధార రూపం నుంచి ఏక బహువచన రూపాలను సాధించటానికి అలఘు లకారం పూర్వమందున్న సాధురేఫ అలఘు లకారమవుతుంది అనే సూత్రం ప్రకారము

వేర్ + ళు —— → వేళ్ళు

ఇక ఏకవచన రూపాన్ని నిష్పన్నం చేయటానికి హలవ సానంబున దుగాగమంబగు సూత్రంవల్ల వేర్ → వేరు అవుతుంది.

సూ-4. ర్ → ర్ / —ళు

సూ-5. ϕ → ఉ / —హ— ≠

C /కాల్/ [కాలు] [కాళ్ళు]
/కీల్/ [కీలు] [కీళ్ళు]

పై రూపాలను సాధించటానికి అలఘు లకార పూర్వ మందున్న లఘు లకారం అలఘు లకారమగును అనే సూత్రంవల్ల

కాల్ + ళు —— → కాళ్ళు అవుతుంది

సూ 5

ఏకవచనరూపం : కాల్ —— → కాలు

సూ 6. ల్ ← ళ్ / —ళు

D /మొసళి/ [మొసలి] [మొసళ్ళు]
/పిడికిళి/ [పిడికిలి] [పిడికిళ్ళు]

పై ఏక బహువచన రూపాలను సాధించటానికి కింది రెండు సూత్రాలు అవసరమవుతవి. రెండు మూర్ధన్యవ్యంజనాల నడుమ నున్న ఊర్ధ్వాచ్చు లోపిస్తుంది . ఈ సూత్రంవల్ల

మొసళి+ళు → మొసళ్+ళుగా మారి 'మొసళ్ళు' అవుతుంది. రెండచ్చుల నడుమ అలఘు లకారం లఘు లకారమవుతుంది అనే ఒకటో సూత్రం ప్రవర్తించటంవల్ల మొసళి' మూల రూపం మొసలి' ఏక వచన రూపంగా మారుతుంది.

సూ-7 $\left.\begin{matrix}\text{ఇ}\\ \text{ఉ}\end{matrix}\right\} \rightarrow \phi$ /మూ. వ్యం-మూ. వ్యం.

E	/దారి/	[దారి]	[దారులు],	[దార్లు]
	/వేరు/	[వేరు]	[వేరులు]	[వేర్లు]
	/పులి/	[పులి]	[పులులు]	
	/ఉలి/	[ఉలి]	[ఉలులు]	

పై ఉదాహరణల్లోని బహువచన రూపాలను సాధించటానికి బహువచన ప్రత్యయం ముందు సంయుక్త వ్యంజన, యకారేతర పూర్వకమైన ఇకారం ఉకారమవుతుంది. ఇట్లా అనటంవల్ల 'దారి+ళు → దారు+ళు →దారు-లు అవుతుంది. సంయుక్త వ్యంజన పూర్వకం అనటంవల్ల పిడికిళ్ళు లోని 'ఇ ఉ గా మారదు యకారేతరం అనటంవల్ల అబ్బాయి, పోయి అన్న పదాల్లో పదాంత ఇకారానికి ఈ సూత్రం వర్తించదు. 'దార్లు అనే రెండో బహువచన రూపాన్ని సాధించటానికి ర్-ల్' ల్-ల్, న్-ల్ ల మధ్య ఉచ్చస్వరం వికల్పంగా లోపిస్తుంది. పై రెండు సూత్రాలను ఈ విధంగా చెప్పుకోవచ్చు.

సూ-8. ఇ → ఉ/వ్య-ళు

వ్య=య, సంయుక్త లేదా ద్విరుక్త వ్యంజనం

(కొనసాగింపు)

సూ-9 $\left.\begin{matrix}ఇ\\ఉ\end{matrix}\right\} \rightarrow \phi \Big/ \begin{matrix}ల్-ల్\\ర్-ల్\\న్-ల్\end{matrix}$ (వికల్పం)

F /ఏతమ్/ [ఏతము] [ఏతాలు]
/చేన్/ [చేను] [చేలు]

న్. మ్ వర్ణాలకు 'ం సంకేతంగా పెట్టుకుంటే పదాంతమైన 'ం' లోపించి తత్పూర్వ స్వరానికి దీర్ఘ మవుతుంది దీని ప్రకారము

సూ 1

ఏతమ్ + ఋ → ఏతా + ఋ — → ఏతాలు అని బహువచన రూపం సాధ్యము

సూ. 1

చేన్ + ఋ → చే + ఋ — → చేలు లవుతుంది

పై సూత్రంలో నకార లోపం అన్ని మాండలికాల్లోనూ వర్తించదు కొన్నిచోట్ల చేన్లు అనే రూపం కనిపిస్తుంది ఆ మాండలికాలకు ఈ సూత్రంలో ం కు అర్థం కేవలం మకారమే. చేండ్లు అనే రూపంవల్ల బహువచన ప్రత్యయ రూపం ఋ గానే గ్రహించాలనే ప్రతిపాదనకు మరింత బలం ఏర్పడుతుంది

సూ-10. అ ం → దీ. అ ϕ / — ఋ

దీన్ని మొత్తాన్ని ఒకే సూత్రంలో చెప్పుకోవాలి లేకుంటే సూత్ర సంఖ్య పెరగటమే కాకుండా, రెండు సూత్రాలు ఒకటి జరిగితే రెండోది విధిగా జరగాలని చెప్పుకోవాల్సి వస్తుంది

పై సూత్రాల్లో 2 4, 6 సూత్రాలను కుదించి కింది విధంగా రాయవచ్చు.

ద్ ⎫
బ్ ⎪
ల్ ⎬ ———→ ఖ్/—ఋ
ర్ ⎭

మొత్తంమీద ఏక బహువచన రూపాలను సాధించటానికి కావాల్సిన సూత్రాలు-అవి ఉండవలసిన క్రమము—

సూ-1. ఇ, ఉ → ϕ /మూ. వ్యం.—మూ.వ్యం.

సూ-2. ద్, బ్, ర్, ల్ → ఖ్/—ఋ

సూ-3 $హ_1 హ_2 హ_3 \rightarrow హ_2 హ_3 హ_1 = హ_2$ అయితే.

సూ-4. ఇ → ఉ/వ్య-ఋ వ్య = య సంయుక్త/ద్విరుక్త వ్యంజనం కాకూడదు.

సూ-5 ఇ, ఉ → ϕ | ల్,ల్ / ర్-ల్ / న్-ల్ (వికల్పం)

సూ-6 అ-ం → దీ. అ-ϕ /—ఋ

సూ.7 ఖ్ → ల్/అ—అ

సూ-8. ϕ → ఉ/హ—≠

ఈ సూత్రాల గురించి :

ఆయా సూత్రాలలో నిర్దేశించిన పరిసరాలు లేకుంటే ఆ సూత్రాలు ప్రవర్తిల్లవు అవి ప్రవర్తిల్లే క్రమాన్ననుసరించి పాక్షిక నియతక్రమ సూత్రాలని, సంపూర్ణ నియతక్రమ సూత్రాలనీ వలయూ

కృత నియతక్రమ సూత్రాలనీ ఇంకా అనేక విధాలు ఉన్నై. ఇంత వరకు చెప్పిన సూత్రాలు కింద పేర్కొన్న సందర్భంలో వలయో కృత నియతక్రమ సూత్రాలు.

సూ-1

బణ్‌డ్‌ఇ + ఋ———— →

సూ-2

బణ్‌డ్ + ఋ———— → బండ్లు

సూ-3 ప్రవర్తిల్లదు

బణ్‌ళ్ + ఋ———— →

సూ 4 ప్రవర్తిల్లదు

బణ్‌ళ్ + ఋ———— →

సూ-5 ప్రవర్తిల్లదు

బణ్‌ళ్ + ఋ———— →

సూ-6 ప్రవర్తిల్లదు

బణ్‌ళ్ + ఋ———— →

సూ-7 ప్రవర్తిల్లదు

బణ్‌ళ్ + ఋ———— →

సూ-8 ప్రవర్తిల్లదు

బణ్‌ళ్ + ఋ———— →

సూ-1 ప్రవర్తిల్లదు

బణ్‌ళ్ + ఋ———— →

సూ-2

బణ్‌ళ్ + ఋ———— →

సూ-3

బళ్‌ళ్ + ఋ———— →

సూ-4 నుంచి సూ-8 వరకు ప్రవర్తిల్లవు

బళ్ + ళు ——————→

బళ్ళు

పై చెప్పిన సూత్రాలన్నీ ఒకసారి ప్రవర్తిల్లటంవల్ల బండ్లు రూపం సాధించడం జరిగింది రెండోసారి అదే క్రమంలో పవర్తిల్లటంవల్ల రెండో రూపం 'బళ్ళు' వచ్చింది. ఈ విధంగా ప్రవర్తిల్లటంవల్ల సాధు రూపాలను సాధించటానికి వీలున్న సూత్ర క్రమాన్ని వలయాకృత నియతక్రమ' సూత్రాలు అంటారు.

చివరగా కొన్ని ఔపవిభక్తిక నామాలు చెయ్యి, చేతులు నుయ్యి, నూతులు గురించి, ప్రస్తుత వ్యాసకర్త చెప్పే దాంట్లో కొన్ని అనుమానాలున్నా, ఇంతకన్నా మేలైన విశ్లేషణ వచ్చేంత వరకూ "చెయ్+ఇ మూల రూపము ఏకవచన రూపసాధనకు యకార పూర్వమై ఇకారాంతమైన త-కారం య-కారం అవుతుంది' అనే సూత్రంవల్ల చెయ్యి ఏకవచన రూపం సాధ్యము. మూలా ధార రూపానికి బహువచన ప్రత్యయం చేరినపుడు అకార పూర్వ మందున్న యకారం లోపిస్తుంది తత్పర్వస్వరానికి దీర్ఘమవు తుంది అనే సూత్రంవల్ల

చేతి+ళు' అవుతుంది తర్వాత 4, 7 సూత్రాలు ప్రవర్తిల్లటం వల్ల చేతులు' రూపం వస్తుంది

Bibliography

రామారావు, సి. (1970) తెలుగులో బహువచన రూప నిష్పత్తి భారతి.

Ramachandrarao C (1973) Pluralization in Telugu Paper submitted for Generative phonology to the University of Delhi.

తెలుగు బహువచనం × తెలుగు బహువచన ప్రత్యయములు

శ్రీ ఖండవల్లి లక్ష్మీరంజనము గారు తెలుగు బహువచన ప్రత్యయములు (తెలుగు : సంపు - 4, సంచి - 3)' అనే శీర్షికతో నా తెలుగు బహువచనం (తెలుగు సంపు-4 సంచి - 1) మీద ఎంతో శ్రమకోర్చి సహృదయంతో చేసిన సద్విమర్శకు ధన్యవాదాలు. ఆ విమర్శకు సమాధానం చెప్పటం అవసరం అందుకే ఇది

నిత్యవ్యవహారంలో వాడే భాషను శాస్త్రీయంగా అర్థం చేసుకోటానికే ప్రాచీన, ఆధునిక వ్యాకర్తల ప్రయత్నం జీవభాషకు మార్పు సహజం ఈ మార్పు ఓ క్రమపద్ధతిలో ఉంటుంది. ఆట్లాంటి పద్ధతుల్ని సహేతుకంగా సశాస్త్రీయంగా విమర్శిస్తూ, వివరిస్తూ కొత్త విషయాలు ప్రతిపాదిస్తూ ఆత్మవిమర్శ కావించుకొంటూ ముందుకు పోవటమే శాస్త్రజ్ఞుడి లక్షణం అయితే అంతమాత్రం చేత సర్వజ్ఞత్వం ఏమీ సిద్ధించదు గాని లోకము, శాస్త్రము ఇట్లా ఉంది, అదే శిరోధార్యము అనటం శాస్త్రీయం గాదు.

ముందుగా శ్రీ లక్ష్మీరంజనం గారు తెలుగు 4 (3) 151 పేజీలో పేర్కొన్న పరిభాషా పదాల్లో కనిపించే అవ్యవస్థ గురించి చూద్దాం. Vowels కు సమానార్థకంగా అచ్చులు, స్వరాలు రెండూ వాడాను ఇ-ఉ లకు ఉచ్చస్వరాలు (Vowels) అని నేను నా వ్యాసంలో చెప్పలేదు. చెప్పింది ఊర్ధ్వాచ్చులు అని మాత్రమే.

Library
Acc. No 36237

అయితే తెలుగు అకాడమీవారు తమ పరిభాషా పదాల నుంచి 'ఉచ్చస్వరం (సంవృతాచ్చులు)' ఇచ్చినట్టున్నారు. వారి దృష్టి నుంచి తప్పుకొని 'రెండు మూర్ధన్య వ్యంజనాల నడుమనున్న ఊర్ధ్వాచ్చు లోపిస్తుంది (పే. 48)' అనే సూత్ర వృత్తిలో ఊర్ధ్వాచ్చు, ఉచ్చ స్వరం కాకుండా నిలిచింది. ఇంకా చాలా చోట్ల మార్చారు. నా వ్యాసం మొట్టమొదటి వాక్యంలో '... సాధించారు. అని నేను రాస్తే సాధించినారు.' అని సవరించారు పరిభాషా పదాల గురించి, సరళ గ్రాంథికం వ్యవహారికం ఇట్లాంటి వాటిగురించి చర్చించ తగింది చాలానే ఉంది. అయితే అందుకు అదును ఇదికాదు.

అదే పేజీలో సిద్ధమైయున్న పరిభాషా ప్రధాన్ని ఎందుకో పరి హరిస్తున్నారు' అంటూ నవ్యభాషా శాస్త్రంలో పూర్వసంకేతాల్ని ఆన్యార్థంలో వాడడంచేత వారి భావాన్ని పట్టుకోవడం కష్టమవుతూంది' అంటారు శ్రీ లక్ష్మీరంజనంగారు. నిజమే. భాషాశాస్త్రం తెలుగులో నెమ్మదిగా అభివృద్ధి చెందుతున్న దశలో ఇది తప్పదు. అయితే ఆధు నిక భాషా శాస్త్రంలో Phoneme కు సమానార్థకంగా వర్ణాన్ని, Syllable కు సమానార్థకంగా **మాత్రను** ఉపయోగిస్తున్నారు. ఉదా హరణకు కాల్ తీసుకుందాం. ఇందులో 'క్-ఆ-ల్' అనే మూడు వర్ణాలు ఉన్నై కాని 'కాల్' ఒకే మాత్ర. వర్ణాలు అచ్చులు (లేక స్వరాలు) హల్లులు (లేదా వ్యంజనాలు) అని ద్వివిధం. ఇకపోతే **ఉత్తమ పంజ్ఞకు** చేకూరి రామారావు 'ఇదంతమై ద్విమాత్రాదిక ...' సూత్రంలో పేర్కొన్న విషయానికి సంబంధం లేదు. ఉదాహరణకు 'పిడికిలి' పదాన్నే తీసుకుందాం. ఇందులో ఎనిమిది వర్ణాలు ఉన్నై. మాత్రలు నాలుగు మాత్రమే అట్లాంటప్పుడు శ్రీ లక్ష్మీరంజనంగారు ఉత్తమ సంజ్ఞకు చేకూరి రామారావు సూత్రానికి ముడిపెట్టడం సమ్ము చితం కాదు.

అదే పేరాలో హలవసానంబునం దుగాగమంబగు' అనే (నా సూత్రం- పే 47) వృత్తి సంశయాస్పదంగా ఉంది అంటారు. నిజమే. అల్పాక్షరం అసందిగ్ధం సారవత్ విశ్వతోముఖమ్ అస్తోభం అన వద్యంచ సూత్రం సూత్ర విదో విదుః' అన్నారు పూర్వులు సూత్రం అసందిగ్ధంగా ఉండవలసిందే. వీరు 150 పేజీ మొదట్లో ఒకటి రెండు సూత్రాలు పరికిస్తూ బాణలిపి, బీజగణిత పద్ధతిలో చెప్పిన సూత్రాలు వృత్తివల్ల అర్థమయినట్టూ, హలవసానంబు .' అనే వృత్తి బీజ గణిత రీతిలో చెప్పిన ఉదాహరణల వల్ల తెల్లమయినట్టు అంటారు. అందువల్ల బీజాక్షర ప్రాయ సూత్రాలే సందిగ్ధానికి తావివ్వటం లేదని స్పష్టమౌతోంది, అల్పాక్షరాలతో, అసందిగ్ధంగా లాఘవంగా బీజా క్షర ప్రాయ సూత్రాలతో చెప్పటానికి ఫీలున్నపుడు అట్లా చెప్పటం ఎందుకు తప్పో బోధపడదు ఇక 151 పేజీలో ఆరోసూత్రానికి నా వృత్తి కాదని వారే స్వవివరణ ఇచ్చారు. 'ఆ లఘులకార పూర్వ మందున్న లఘులకారం అలఘులకారమగును' అని నేను చెబితే 'లఘులకారం అలఘు లకారంగా మారుతుంది అలఘు 'ఋ' వర్ణం పరమైనప్పుడు అంటారు వారు.

శ్రీ లక్ష్మీరంజనంగారు బాలవ్యాకరణ బహువచన సూత్రాలకు ఉన్న వివరణలకు తోడు మరొక్కటి చేర్చారు చిన్నయసూరి 'గోర్లు, గోరులు చెప్పాడు గోళ్ళు, వేళ్ళు సాధించినట్లు కనబడదు అతని దృష్టిలో వేరులు వేర్లు అని మాత్రమే ఉంటాయి కాబోలు. **చిన్నయ సూరిది వ్యావహారిక భాషాదృష్టి కాదనడం తథ్యము** అంటారు. నిజమే చిన్నయసూరిది వ్యావహారిక భాషాదృష్టి కాదు కావ్యభాషా దృష్టే అయితే నీళ్ళు గోళ్ళు మున్నగు రేపాంతములకును బహువచన సంయోగమును నిట్ల లఘు ళకారము బహుళ ప్రాచీనకవి ప్రయోగ

దృష్ట యుయ్యెడి అని విద్వాన్ దూసి రామమూర్తిశాస్త్రిగారు 'బాలవ్యాకరణ-టీక (పే 218-19)'లో చెప్పారు. అంతేగాక 'నీతి చంద్రికలో గోళ్ళు' అనియు బాలవ్యాకరణ పీఠికలో లక్షణ గ్రంథముల 'పేళ్ళు' అనియు రూపములు కానవచ్చుచున్నవి అని రమణీయము (పే 308) అందుకే 'కావ్యభాషా వ్యాకరణం అన్నిభాషలకి సమంగా వర్తిస్తుందనే భ్రాంతి ఒకటి చాలా మందికి ఉన్నట్టు కనిపిస్తుంది ఆ వ్యాకరణ సూత్రాలకి యీ భాషాప్రయోగాలు అనుగుణంగా ఉన్నాయా లేదా అనే విషయం వారు పరిశీలించిడం లేదు (పే 68-69)' అని 1914 లో అంటే అరవై సంవత్సరాలనాడు 'తెలుగు కాంపొజిషన్ సబ్ కమిటీ మెజారిటీ సభ్యుల నివేదికకు అసమ్మతి తెలుపుతూ గురజాడ అప్పారావుగారు అందజేసిన డిసెంటీ పత్రం లో ఉంది సూరిది ఏ భాషాదృష్టో 'తధ్యము సుమతీ అనేవారు చెప్పవలసిందే అసలు సమస్య సూరి వ్యవహారిక భాషా పదాలు గ్రహించారా, బహుళ ప్రాచీన కవి ప్రయోగాలు వివరించారా అన్నది కాదు. కళ్ళు మొదలైన పదాలు ఎందుకు సాధించలేదు అన్నదీ కాదు. మరేంటయ్యా అంటే ళ్ళు' బహువచన ప్రత్యయమా కాదా అన్నది.

శ్రీ లక్ష్మీరంజనంగారు 'రెండచ్చుల నడుమ అలఘులకారం లఘులకార మవుతుంది అనే నా సూత్రాన్ని చర్చిస్తూ 'అచ్చుల నడుమ మూర్ధన్యత్వం దంత్యతగా మారుతుందో లేదో మేము చెప్పజాలము' అంటారు వారే భాషాశాస్త్రజ్ఞులుగా పేర్కొన్న శ్రీ కోరాడ రామకృష్ణయ్యగారు తమ పుస్తకం సంధి (పే 126-28) లో ఈ కింది ఉదాహరణలు ఇచ్చారు:

తమిళము	తెలుగు
కుళమ్	కొలను
తళిర్	తలిరు
పొరళ్	పొరలు
తాళ్	తాలు

చారిత్రకంగా పదమధ్య పదాంత అలఘు లకారాలు లఘు లకారంగా మారాయనటానికి ఇది చాలనుకొంటా నే చెప్పిన సూత్రం ళ్ → ల్ / అ-అ గాల్లో తయారు చేసిందేమీకాదు దానికి చారిత్రక విలువ కూడా ఉంది ద్రావిడ భాషల తులనాత్మక పరిశీలనంవల్ల ఏడో శతాబ్దానికి చెందిన ప్రొద్దుటూరు, విప్పర్ల శాసనాలలో కనిపించే సంవత్సరంబుళ్, ప్రసాదంబుళ్ అనే రూపాలవల్ల కావ్యభాషాకాలాని కన్నా బహువచన ప్రత్యయం ళ్ ప్రాచీన మనటానికి ఆధారాలు ఉండగా లోకసిద్ధం కాదనడం పొసగదు.

'సిద్ధమైన బహువచన రూపం సాధించటానికి లోకమునందు అసిద్ధమైన ఏకవచన రూపం గ్రహించవలసిన ఆవశ్యకత ఏమిటో వివరించలేదు. (పే 154) ఇంకా 'లోకము శాస్త్రము ఇట్లుండగా పిడికిళి, రోకళి, మొసళి శబ్దాలు ప్రతిపాదించడంలో ప్రమాణమేమిటి? ఏకవచనంలో నిర్హేతుకంగా అలఘులకారం చెప్పకోమని ఆదేశింప లేదు' అంటారు శ్రీ లక్ష్మీరంజనంగారు లోకసిద్ధము అసిద్ధము అనే దానిమీద శాస్త్రం ఎప్పుడూ నిలవదు ఒకరి ఆదేశాల ప్రకారమూ నడవదు భూమి చుట్టూ సూరీడు తిరుగుతున్నాడు అన్నది లోకం ఒకప్పుడు. సరే కింది ఉదాహరణాన్ని బాలవ్యాకరణం ప్రకారం చూద్దాం.

బాల. ఆచ్ఛి. 12

కాలు + లు ——————→

బాల. ఆచ్ఛి. 14

కాల్ + లు ——————→

కాళ్ + లు → కాళ్ళు

పై ఉదాహరణలో పదంలోగాని బహువచన ప్రత్యయంలో గాని మూర్ధన్యత లేదు బాల. ఆచ్ఛి. 12 సూత్రంవల్ల పదాంత ఉకారానికి లోపం జరిగి బాల. ఆచ్ఛి. 14 సూత్రంవల్ల పదాంత లఘులకారానికి మూర్ధన్యత్వం సిద్ధింప జేసారు సూరి. **మరోపారి నేను అడిగేది ఏమంటే పదంలోనూ లేక ప్రత్యయంలోనూ లేక మూర్ధన్యత బహువచన రూపాల్లోకి ఎక్కడ్నించి వచ్చింది** ఇది సహేతుకమా? సహజమా? ఇంకా 'బహుళ గ్రహణము చేత పిల్లలు-పులులిత్యాదులందు లోపములేదు' అంటారు సూరి. ఈ మూర్ధన్యత్వానికి కారణం మాత్రాసంఖ్య అంటారు చేకూరి వారు. ఇద్దర్నీ కాదంటాన్నేను

ఇక పిడికిలి, మొసలి, కొడవలి' మొదలైన పదాలు చూద్దాం. పిడికిలికి పిడికిళి-లు, పిడికిలు-లు అనీ, మొసలికి మొసళ్ళు, మొసలు-లు అనీ, కొడవలికి కొడవళ్ళు, కొడవళు లు కొడవలు-లు అనీ బహువచన రూపాలు సూరి ఇచ్చారు పైన సూచించిన పదాల్లోనైనా మూర్ధన్యత ఎక్కడ్నించి వచ్చింది? పోనీ నేను ప్రతిపాదించిన పద్ధతి పై రూపాలు సాధించటానికి సరిపోతుందా? చూద్దాం నేను 'కొడవళి' అని మూల రూపం ఇచ్చాను.

సూ-1

(a) కొడవళి + ళు ——————→

కొడవళ్ + ళు → కొడవళ్ళు

భాషా వ్యవహర్త సూత్రాలని అన్వయించుకొనే క్రమంమీద మిగతా రూపాల సాధనం సాధ్యం.

(b) కొడవళి+ళు —సూ - 7 (ప్రత్యయాని)→
కొడవళి+లు —4 సూ -→
కొడవళు+లు→కొడవళు-లు

(c) కొడవళు+లు —సూ-7 (పదాంత ళకారానికి)→
కొడవలు+లు →కొడవలు-లు

ఈ విధంగా వివిధ రూపాల్లో మూర్ధన్యత ఆకాశం నుంచి ఊడి పడింది అనక సహజంగా సాధించవచ్చు ఇది పురాతనాంశమా? సహేతుకంగా, సహజంగా అలఘులకారము చెప్పుకోవద్దా? కొడవళి అని మూలరూపం తీసుకోవటం శబ్దాల మూతులు ముక్కులు వికృతం చెయ్యడమా?

ఇంతకూ చెప్పొచ్చేదేమిటంటే చిన్నయ నాటి పదాల బహువచన రూపనిష్పత్తికైనా బహువచన ప్రత్యయం 'ళు' అని చెప్పక తప్పదు. ఇక సంధి విషయంలో ఈ కింది రెండు ఉదాహరణల్ని చూద్దాం.

1. కోటి+లు+లేవు→ కోట్లు లేవు

2 కోట+లు+లేవు→ కోటల్లేవు
కోటలు లేవు

మొదటి ఉదాహరణలో పూర్వసంధి బలీయం రెండో ఉదాహరణల్లో పరసంధి బలీయం. లు-బహువచన ప్రత్యయం అనుకుంటే,

రెండో ఉదహరణలో మొదటి దాన్లో '* కోటుల్లేవు అని కావాలి కాని ఇది అనిష్టరూపం నా వివరణ ప్రకారం ళు-బహువచన ప్రత్యయం గాబట్టి రెండు మూర్ధన్య వ్యంజనాల నడుమ ఊర్ధ్వాచ్చు లోపం నిత్యం కాబట్టి మొదటి ఉదాహరణలో ఇ-లోపించి 'కోట్లు లేవు సాధ్యం. ల్-ల్ మధ్య హ్రస్వాచ్చు లోపం వికల్పం గాబట్టి కోటల్లేవు అని కోటలు లేవు' అనీ రెండురూపాలు సాధ్యం అంటే బహువచన రూప నిష్పత్తిలో అవసరమైన సూత్రాలు తెలుగు స్వర లోప సాధన్ని సుగమం చేస్తునై. అంటే మొత్తం వ్యాకరణంలో సూత్రాలు సులభత్వం (Simplicity) కలిగిస్తున్నాయా లేదా అని చూడవలసింది

తెలుగులో బహువచనాలు ఒకటికన్నా ఎక్కువ ఉన్నాయని ఒప్పుకోవడం శాస్త్రీయ పద్ధతే (155) అయితే ఆ బహువచనాలు సామాన్య వ్యవహర్త తన నిత్యవ్యవహారంలో వాడుతున్నపుడు, రచయితలు తమ పుస్తకాల్లో రాస్తున్నపుడు, అసలు వ్యాకరణాలు ఎందుకు? వ్యాకరించటం ందుకు? ఈ సందర్భంలో శ్రీ కోరాడ రామకృష్ణయ్యగారి మాటల మననం అవసరం కావచ్చు. 'మన లాక్షణికులకు నన్నయాదుల యందును వారు రచించిన భారతాది గ్రంథముల యందును గల గౌరవాతిశయముచే వారాకాలమునఁ బ్రయోగించిన భాషయేగాని వేఱు భాష సత్కావ్యంబులఁ జెప్పరాదని శాసించుటం జేసి త్రత్ప్రయోగ ప్రామాణ్యమను గదిగట్టును దగిలించుకొని మన భాషకు మార్పు లేదని కొందఱు తలంచుచున్నారేగాని యిప్పటి కాంద్రమునకు గాలభేదమునఁ గల్గిన మార్పులనుబట్టి కన్నడము, ఆంగ్లీషు మొదలగు భాషలకుం బోలెఁ దాత్కాలిక భాషా విశేషము లను సూచించు రెండు మూడు వ్యాకరణములైనను బయలుదేఱి

యుండవలసిన దను విషయమును గమనింపకున్నారు.' ఈయనే డు, ము, వు లు ప్రథమా విభక్తి ప్రత్యయములనుటయే పొసఁగునట్లు తోచదు. అంటారు కాని పండిత విరచితంబులైన తెలుగు వాచకాల్లో ఇప్పటికీ డు-ము-వు-లు ప్రధమావిభక్తి అని బట్టీవేయించటం సూరి వ్యాకరణాన్ని ఉచితమైన సవరణలతో స్వీకరించటం కామాలుఃఃః

4. మాండలికాల వివరణలో 'తెలుగు బహువచనం'లో ఇచ్చిన సూత్రాల ఉపయోగం ఇందులోనూ ఇవ్వ వీలు పడకపోవటం
5. ము' బహువచన ప్రత్యయం అంటానికి బదులు 'ములర్ణంబు బహువచనంబు' అంటం
6. ఇంతకంటే మేలైన విశ్లేషణ వస్తే ఒప్పుకోటానికి అభ్యంతరం లేకపోవటం.

రిఫరెన్సులు

1 అప్పారావు, గురజాడ (1968) డిసెంటు పత్రం' అను: పోరంకి దక్షిణామూర్తి, విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, ఏలూరు రోడ్డు విజయవాడ-2.

2 Radhakrishna Budaraju (1971) Early Telugu Inscriptions Andhra Pradesh Sahitya Acadamy Kalabhawan Saifabad Hyderabad-4.

3 రామకృష్ణయ్య, కోరాడ (1971) 'సంధి (ఆంధ్రభాషా సంధి నియమముల చారిత్రక పరిశీలనము) కోరాడ నాగేశ్వరరావు, అచ్యుత రామయ్య వీధి, అమలాపురం, తూ. గో. (జిల్లా) ఆం ప్ర.

4. రామమూర్తిశాస్త్రి, దూసి (1967) బాలవ్యాకరణము, గ్రాంధి కాంధ్ర కల్పకము అను నామాంతరముగల బాలవ్యాకరణ సారస్య సర్వస్వ పేటిక యను టీకతో గూడినది.' వావిళ్ళ రామస్వామి శాస్త్రులు అండ్ సన్స్ మద్రాసు.

5. వేంకటరమణశాస్త్రి, దువ్వూరి (1964) 'రమణీయము, బాల వ్యాకరణ సమీక్ష' నందినీమందిరం, రామ్‌నగర్. విశాఖ పట్టణం-3.

ఇంకోసారి తెలుగు బహువచనం

1970 జూన్ నెల భారతి'లో 'తెలుగులో బహువచన రూప నిష్పత్తి' అనే రామారావుగారి వ్యాసం అచ్చయింది భాషాశాస్త్ర పద్ధతిలో తెలుగు బహువచనాల పరిశీలన చేసిన మొదటి వ్యాసం ఇదే ననుకుంటాను. ఆ వ్యాసం చివర పేర్కొన్న అంశాలనుబట్టి దాన్ని గురించిన ఆలోచన వారు 1968 లోనే చేసినట్టు తెలుస్తున్నది. ఆ తర్వాత 1975 లో 'తెలుగు బహువచనం' అనే పేరుతో తెలుగు అకాడమీ వారి 'తెలుగు పత్రికలో నేనొక వ్యాసం ప్రకటించాను. దీని రచనకూడా బీజాలు 1973లోనే రామారావుగారి దగ్గర భాషా శాస్త్ర విద్యార్థిగా ఉన్నప్పుడే పడ్డాయి దీని తొలి రచన ఢిల్లీ యూని వర్సిటీలో ఒక కోర్సుకోసం ఇంగ్లీషులో జరిగింది ఆ రచన 1973 నవంబరులో పూర్తయింది.

రామారావుగారి వ్యాసం చాలా విపులమైంది. తెలుగు భాషను గురించి ఎన్నో విషయాలను అది వెలుగులోకి తెచ్చింది. అయితే ఆయనమీద సంప్రదాయప్రభావం అధికంగా ఉన్నట్టు కనిపిస్తుంది. చాలాచోట్ల ప్రాచీన వ్యాకరణాల ప్రతిపాదనల్ని యథాతథంగా అంగీకరించారు. అందులో ముఖ్యమైంది నామబహువచన రూపాలైన 'లు-ళు' అనే రూపాలలో 'లు'నే మూలరూపంగా గ్రహించి ప్రకృతి ప్రత్యయాల్లో వచ్చే మూర్ధన్యళకారాన్ని సూత్రంద్వారా నిష్పన్నం చేశారు మూర్ధన్య పరిసరంలో అ మూర్ధన్యధ్వని మూర్ధన్యం కావటం సహజమే అంటే కోడి+లు' ఉన్నప్పుడు కోళ్ళు' అని సాధించ టానికి ఎటువంటి అభ్యంతరం లేదు. కాని 'కాలు+లు=కాళ్ళు అని

గానీ, మొసలి+లు=మొసళ్ళు' అనిగానీ ప్రకృతి ప్రత్యయాల్లో లేని మూర్ధన్యత్వాన్ని సూత్రంద్వారా సాధించటం చాలా వింతైన దారిలాగా నాకు కనిపించింది. అందువల్ల 'ళు అనే ప్రత్యయ రూపాన్ని మూలరూపంగాగ్రహించి,ఆమూర్ధన్య రూపాన్ని సూత్రంద్వారా సాధించాను. మా ఇద్దరి వ్యాసాల్లో ఇంకా మరికొన్ని భేదాలున్నా ప్రధానమైంది ఇదే కొంతవరకు ఆ భేదాలు ఈ భేదాన్నుంచి ఉత్పన్నమైనవే. నా వ్యాసంలో ప్రతిపాదనలు అంత వివరంగా లేవు వ్యాస విస్తర భీతివల్ల చాలా స్థూలంగా మాత్రమే వాటిని ప్రస్తావించాను. మరోసారి తెలుగు బహువచనం (భారతి 1976 డిశంబరు) అనే వ్యాసంలో అభిప్రాయాలను మన్నన చేసి సవిమర్శకంగా పరిశీలించినందుకు వారికి కృతజ్ఞతలు అయినా శాస్త్ర విషయాల్లో అభిప్రాయభేదాలు తప్పనిసరి కాబట్టి పూర్వం స్థూలంగా మాత్రమే చర్చించిన ప్రతిపాదనలను మరికాస్త వివరిస్తూ రామారావుగారి అభ్యంతరాలకు సమాధానాలు చెప్పటానికి ప్రయత్నిస్తాను. ఆంతేగాక రామారావుగారి మొదటి వ్యాసాన్ని పునఃపరిశీలించటంవల్ల తక్కిన మరికొన్ని విషయాలనుకూడా ఈ వ్యాసంలో ప్రస్తావిస్తాను. (నా యీ పరిశీలన లక్ష్యం రామారావుగారి వ్యాస ప్రాధాన్యాన్ని తగ్గించటానికి ఉద్దేశించి గాదు ఇంతటి చర్చను రేపేపించిన వ్యాసం చాలా ముఖ్యమైనదని వేరే చెప్పాల్సిన అవసరం లేదు.)

తెలుగు బహువచన రూప సాధనలో రామారావుగారి ముఖ్యమైన అభ్యంతరాలు ఇవి.

1. కొడవళి లాంటి మూలరూపాల ప్రతిపాదన కూడదు.

2. బహువచన ప్రత్యయం 'ళు' కాదు.

ఇవిగాక నా ప్రతిపాదనల్లో బలమైన ప్రతిపాదన 'సూత్రాల సహజత్వం గురించి విస్తారంగా చర్చిస్తూ ఒక వైపున నాప్రతిపాదనలు సహజమైనవేనంటూ మరొకవైపున నిరాకరించారు సూత్రాల సహజత్వాసహజత్వాలను నిర్ణయించటం ఇంకా పూర్తిగా అంతుబట్టని విషయమే అయినప్పటికీ వ్యాకరణాల్లో రచించబడిన సూత్రాల ప్రయోగ వ్యాప్తినిబట్టి సూత్రాల సహజత్వాన్ని నిర్ణయించవచ్చు బహువచన రూపసాధనలో అవసరమైన సూత్రాలు, అంత వరకే పరిమితమా? లేక సంధి లాంటి ఇతర వ్యాకరణ కార్యాల్లో కూడా కావాల్సి ఉంటాయా? అనే ప్రశ్నలకూ, సూత్రాల్లో మార్పు కలిగించే పరిసరాలు పదాంశ విధేయాలా? వర్ణవిధేయాలా? అనే ప్రశ్నలకు లభించే జవాబుల్నిబట్టి సూత్రాల సహజత్వాన్ని నిరూపించవచ్చు సాధురూపాలన్నిటినీ సాధించగలిగి, అసాధు రూపాలను సాధించలేని సూత్రాలను సహజమైనవిగా పేర్కొనవచ్చు. వర్ణనాత్మక వ్యాకరణంలో చారిత్రక ధ్వనుల మార్పుల్ని సూచించే సూత్రాలు కూడా సహజ సూత్రాలవుతై. మాండలికరూప భేదాలను నిరూపించటానికి వీలు కలిగించినా సహజ సూత్రాలే అనవచ్చు అట్లాగే ప్రాచీన రూపాలకు సరిపోయే మూలరూపాలను ప్రతిపాదించి వాటివల్ల వ్యాకరణ సౌలభ్యం సాధ్యమౌతే అవి సహజమూలరూపాలవుతై. ఇవన్నీ ముందుముందు సందర్భోచితంగా చర్చించబడతై. శబ్దపరిమాణాన్ని తెలుగు క్రియల్లో కూడా చాలా సూత్రాలకు నియమంగా గుర్తించాల్సి ఉంటుందని రామారావుగారు అంటారు ఈ సూత్రాల సంఖ్యానియమం తెలుగునామాల్లోగాని, తెలుగుక్రియల్లోగాని అవసరం లేదు ప్రత్యామ్నాయ పద్ధతులు చూపించబడతై.

ప్రస్తుత వ్యాసకర్త తెలుగు (1975)' లో ప్రకటించిన వ్యాసంలో ప్రతిపాదించబడిన కొన్ని సూత్రాలు ఇవి

1. రెండు మూర్ధన్య వ్యంజనాల నడుమ ఉన్న ఊర్ధ్వాచ్చు నిత్యంగా లోపిస్తుంది
2 అలఘులకార పూర్వమందున్న 'డ్,ర్,ల్ వ్యంజనాలు అలఘు లకారంగా మారతై.
3 పూర్వపదాంత వ్యంజనం పరపదాది వ్యంజనం ఒకే వర్గానికి చెందినా వాటి ఉచ్చారణా స్థానం ఒక్కటైనా, పూర్వ పదాంత వ్యంజనం మూర్ధన్య వర్ణమై పరపదాది వ్యంజనం 'ర్ ల్,న్' లలో ఏ ఒక్కటైనా వాటిమధ్యనున్న హ్రస్వస్వరం వికల్పంగా లోపిస్తుంది.
4 రెండచ్చుల మధ్య అలఘులకారం లఘులకారం అవుతుంది.
5 పదాంత వ్యంజనానికి ఉకారం చేరుతుంది. వ్యంజనలోపం, లోపదీర్ఘత స్వరసమీకరణం - బహువచన రూపసాధనలో అవసరమైన మరికొన్ని సూత్రాలు ఇవన్నీ వర్ణ విధేయ సూత్రాలు కేవలం వర్ణాలు (ఒకటి గాని ఎక్కువ గాని) మాత్రమే రూపభేదానికి కారణంగా నిర్దేశిస్తే సరిపోతుందన్న మాట

భారతి (1970 జూన్) లో రామారావుగారు ప్రతిపాదించిన సూత్రాలు, ప్రస్తుతం కావల్సినవి, ఇవి.

6. బహువచన ప్రత్యయం ముందు ఉదంత నామాల్లో చివరి వ్యంజనమైన స్వరపూర్వక లకారం ద్విమాత్రాధిక ఇదంత శబ్దాల్లో స్వర పూర్వక లకారం మూర్ధన్య శపర్ణంగా మారుతుంది

7. బహువచన ప్రత్యయం ముందు ఇ ఉకారాలు అంతంలో ఉండి, పూర్వంలో ఉన్న ర కారం లకారమవుతుంది.
8. అనునాసిక వర్ణ పూర్వకమైనా కాకపోయినా మూర్ధన్య వర్ణాలు ద్విరుక్తమైనా కాకపోయినా (ట్ ట్, డ్ డ్ ళ్) ఈ వర్ణాల మీద ఉన్న ఉకారం లకారం పరమైనప్పుడు నిత్యంగా లోపిస్తుంది
9. బిందు పూర్వకమైనా కాకపోయినా ద్విరుక్తమైనా కాక పోయినా, మూర్ధన్య దంత మూలీయ వర్ణాల (ట్ ట్ట్, డ్ డ్డ్ ణ్, న్ న్న్ ర్, ర్ర్, ల్ ల్ల్ తరవాత (మీద) ఉన్న అచ్చు లకారం పరమైనప్పుడు వికల్పంగా లోపిస్తుంది. ఎనిమిదో సూత్రంలో సూచించిన పరిసరాల్లో లోపించగా ఇతర పరిసరాల్లో మిగిలిన ఉకారమూ మిగతా అచ్చులు ఈ సూత్రానికి విషయాలు.

రామారావుగారు సూత్రాలను పదాంశ విధేయాలనీ వర్ణ విధేయాలనీ రెండు తెగలుగా విభజించారు రూప భేదానికి కారణం పదాంశాలయితే అట్లాంటి సూత్రాలను పదాంశ విధేయ సూత్రా లంటారు రామారావుగారు ప్రతిపాదించిన ఆరు, ఏడు సూత్రాలు ఇందుకు ఉదాహరణలు బహువచన ప్రత్యయం ముందు లేదా విభక్తి ప్రత్యయం ముందు అని ఒక సూత్రానికి పదాంశ సంబంధమైన పరిసర నిర్దేశం చేస్తే ఆ సూత్రం పదాంశ విధేయ సూత్ర మౌతుంది వర్ణ శాస్త్రంలో పదాంశ విధేయ సూత్రాల అవసరం ఉండదని చెప్పలేం గాని వీటి ప్రవృత్తికన్నా వర్ణ విధేయ సూత్రాల ప్రవృత్తి విస్తృతంగా ఉంటుందని భాషా శాస్త్రం ఒప్పుకుంటుంది పదాంశ విధేయ సూత్రాలు పేర్కొన్న పదాంశాలకు మాత్రమే పరిమితమైతే

వర్ణ విధేయ సూత్రాలు భాషలో సర్వత్రా వర్తిస్తాయి. సరిగ్గా ఇందుకే బహువచన రూప సాధనలో వర్ణ విధేయ సూత్రాలనే కాకుండా పదాంశ విధేయ సూత్రాలను కూడా పేర్కొన్న రామారావు గారి ప్రతిపాదనలకన్నా అన్నీ వర్ణ సూత్రాలనే ప్రతిపాదించిన ప్రస్తుత వ్యాసకర్త విశ్లేషణ మేల్తరం అనేది

రామారావుగారు పేర్కొన్న మాత్రానియమ (ఆరో) సూత్రాన్ని చూద్దాం ఈ సూత్రం వల్ల బహువచన ప్రత్యయం పరమైనప్పుడు కాలు' వంటి ఉదంత నామాల్లో స్వరపూర్వక పదాంత లకారం మూర్ధన్య మౌతుంది కాలు+లు=కాళు+లు అయి స్వర లోప (ఎనిమిది) మూర్ధన్య వర్ణ సమీకరణ సూత్రాల వల్ల 'కాళ్ళు' అనే రూపం వస్తుంది అంటే ఇట్లాంటి ఉదాహరణంలో మాత్రా నియమ ప్రస్తక్తి లేకుండా మూర్ధన్య సాధన చేశారు ఇక 'మొసలి' వంటి ఇకారాంత పదాలు ద్విమాత్రాధిక శబ్దాలు కాబట్టి, స్వర పూర్వక పదాంత లకారం ళకారంగా మారుతుంది. పులి వంటి ఇదంత నామాల్లో లకారం స్వరపూర్వక మైనప్పటికీ, ఇకారాంత మైనప్పటికీ ద్విమాత్రాధికం కాకపోవటం వల్ల, మూర్ధన్యం కాదు. పైన పేర్కొన్న మూడు ఉదాహరణాల్లోనూ పదాంత లకారాలు స్వరపూర్వకమైనట్టివే వీటికి బహువచన ప్రత్యయం పరమైనప్పుడు 'కాలు' వంటి నామాల్లో పదాంత ఉకారంవల్లా, 'మొసలి వంటి పదాలు ద్విమాత్రాధికాలు కావటం వల్లా మూర్ధన్యత్వం కలుగు తున్నట్టూ 'పులి వంటి రూపాలు ద్విమాత్రాదికాలు కాకపోవటంవల్ల పదాంత లకారం మూర్ధన్య లకారం కానట్టూ అర్థం అవుతుంది. అంటే బహువచన రూపనిష్పత్తిలో ఒకచోట పదాంత లకారం మరొక చోట మాత్రా సంఖ్య మూర్ధన్యత్వానికి కారణం అంటారు రామారావు

గారు అంతేగాక కాలు, పులి' నామాల మాత్రా సంఖ్య ఒకటే అయినప్పటికీ 'పులి' ద్విమాత్రాధికం కాకపోవటంవల్ల మూర్ధన్యత్వం కలగటం లేదనీ అంటారు శబ్దాల రూప భేదాలను మామూలుగా కనిపించే రూపాల (surface forms) నుంచి సాధించాలని రామారావుగారు ఆనుకోవటం వల్ల ఈ చిక్కులన్నీ కలిగాయి.

కాళ్లు అనే బహువచన రూపాన్ని సాధించటానికి కాల్ అనే హలంత మూలరూపం ప్రస్తుత వ్యాసకర్తచేత ప్రతిపాదించబడింది. దీనికి బహువచన ప్రత్యయం ళు చేరి మూర్ధన్యవర్ణ పరిసరంలో ఉన్న లకారం మూర్ధన్య మౌతుంది అనే సూత్రం వల్ల 'కాళ్లు రూపం వస్తుంది. పదాంతవ్యంజనానికి ఉకారం చేరుతుందనే సూత్రంవల్ల కాలు అనే ఏకవచన రూపం సాధ్యం ఈ ఏకవచన రూప సాధనలో అవసరమైన ఉగాగమసూత్రం అన్య భాషాపదాల్లో కూడా కావాలి కార్-కారు పెన్=పెన్ను ఇందుకు ఉదాహరణంబు. నకారాంత పదాల్లో నకారం ద్విత్వమైన తర్వాత ఉకారం చేరుతుంది. కాని చవర్గ వ్యంజనాలు యకారం అంతంగా ఉన్న పదాలకు మాత్రం ఇకారం చేరుతుంది ఉదాహరణకు 'వాచ్=వాచి కాలేజ్ = కాలేజి టిపాయ్=టిపాయి మొదలైనవి ఉలి-వులి వంటి పదాల బహువచన రూప నిష్పత్తిలో రెండచ్చుల మధ్య అలఘులకారం (ళ్) లఘు లకారం (ల్) అవుతుంది అవే సూత్రం కావాలి ఈ సూత్రం ప్రవర్తిల్లటంవల్ల పులి+ళు=పులి+లు అయి స్వరసమీకరణం జరిగింది. పులు-లు అనే రూపం సాధ్యమౌతుంది. రెండు స్వరాల నడుమ మూర్ధన్యలకారం అమూర్ధన్యం కావటం చారిత్రక ధ్వని మార్పు. ఉదాహరణకు తమిళంలో తళిర్ అనే పదం తెలుగులో తలిరు' అని అవుతుంది అదీగాక ఉచ్చారణ సౌలభ్యం కోసం అయినా మూర్ధ

న్యాలు అమూర్ధన్యాలుగా మారటమే సహజం నేటి కాలపు భాషకు రచించిన సూత్రాల ద్వారా చరిత్రను సూచించగలిగితే అది స్వాగతించతగిందే వర్ణనాత్మక వ్యాకరణంలో చారిత్రకాంశాలను జోడించ గూడదన్న మూఢ విశ్వాసం ఇప్పటి భాషా శాస్త్రజ్ఞుల కెవరికీ లేదు (భారతి, జూన్ 1970) అని రామారావుగారు కూడా అంటున్నారు. కాబట్టి నాలుగో సూత్రం సహజమైందని ఒప్పుకోటానికి వారికి అభ్యంతరం ఉండదనుకొంటాను

కొడవళి, రోకళి' అనే విధంగా నా వ్యాసంలో మూల రూపాలను ప్రతిపాదించటం జరిగింది మాత్రా సంఖ్యానియమం తప్పించుకోవటానికి మాత్రమే పై విధంగా అసహజమైన మూర్ధన్యాలకారఘటిత మూలరూపాలను ప్రతిపాదించాల్సి వచ్చిందని రామారావుగారి ముఖ్యమైన విమర్శ బాలవ్యాకరణం ఆచ్చిక పరిచ్ఛేదంలో 12, 13 14, 16 - సూత్రాలలో కొడవలి, కాలు, పులి అనే ఏకవచన రూపాలకు క్రింది బహువచన రూపాలు కనబడతై.

(a)	కొడవళు-లు	కొడవలు-లు	కొడవళ్ళు
(b)	——	కాలు-లు	కాళ్ళు
(c)	——	పులు-లు	'___'

ఇక్కడ ముఖ్యంగా గమనించాల్సిన విషయం ఒకటుంది రామారావుగారు పేర్కొన్న బహువచన ప్రత్యయం లు పరమైనప్పుడు, ఆయన ప్రతిపాదనల ప్రకారం కూడా 'కొడవళు-లు అనే బహువచన రూపం సాధించవచ్చు. కనీసం కొడవళు-లు' వంటి

(వికల్ప/చారిత్రక) రూపాల కోసమైనా రామారావుగారు మూర్ధన్య లకారఘటిత నామాలను గుర్తించాల్సి ఉంది. a b- ఉదాహరణలలో మాత్రమే మూర్ధన్యలకారముంది, a-ఉదాహరణలో ఆవ్యవహితం గానూ ద్విత్వంగానూ b-ఉదాహరణలో ద్విత్వంగానూ ఉంది. అంటే b-ఉదాహరణలో అవ్యవహితంగా మూర్ధన్యలకారంలేదు c-ఉదాహరణలో ద్విత్వంగాగానీ అవ్యవహితంగాగానీ బహువచనంలో మూర్ధన్య లకారం కానరాదు. అంటే నేను మూలరూపాలలో మూర్ధన్య లకారాన్ని ప్రతిపాదించిన బహువచన నామాలలో అవ్యవహితంగా, ప్రత్యయేతర పదాంత మూర్ధన్యలకారం అరుదుగానైనా చారిత్రకంగా కనిపిస్తుంది మూలరూపాలలో శకారాన్ని ప్రతిపాదించని బహువచన నామాలలో అవ్యవహితంగా అది కనిపించదు 'హంస వింశతి'లో మాత్రం కాళు-లు' రూపం ఉన్నట్టు నిఘంటుకారులు ఉదాహరించారు తోలు పదానికి తోళు-లు' రూపం ఇచ్చారుగాని, ప్రయోగం లేదు ఇవి 'కవుల భాషలో' కొడవళు-లు మొదలైన పదాల సామ్యం (analogy) వల్ల ఏర్పడి ఉండవచ్చు. కాబట్టి మూల రూపాలలో మూర్ధన్యలకార ప్రతిపాదన మాత్రాసంఖ్యా నియమం తప్పించుకోటానికిగాని కేవలం సూత్రరచనా సౌకర్యంకోసంగానీ కాదనీ 'భాషా లక్షణాన్ని పట్టి చూపటానికేనని విదితమౌతుంది

శబ్దాల రూప భేదాలను మామూలుగా కనిపించే రూపాల (surface forms) నుంచే సాధించే వీలున్నప్పుడు భిన్నమైన మూల రూపాలను (abstract underlying forms) ప్రతిపాదించటంలో వ్యాకరణ సౌలభ్యం లేదు అనేది రామారావుగారి మరో అభియోగం ఒక భాషలో ధ్వనిభేదం (phonetic variant)గా గుర్తించటానికి వీలులేని వర్ణాలను మూలరూపాలలో ప్రతిపాదించి, వాటిని మధ్యలోనే

సూత్రాలద్వారా తొలగిస్తే అట్లాంటి మూలపదాలను శుద్ధమూల రూపాలు (abstract underlying forms) అంటారు. ఈ శుద్ధమూల రూపాలను ప్రతిపాదించటంలో వ్యాకరణ సౌలభ్యం లేదు గాని, ప్రస్తుత వ్యాసక ర్తచేత ప్రతిపాదించబడిన కొడవళి మూల రూపాల లోని మూర్ధన్య లకారాన్ని ధ్వనిభేదంగా కూడా ప్రతి వ్యవహ ర్త గు ర్తించగలడు అయితే ధ్వని విధేయ స్థాయి (phonetic level) లో ద్వితత్వరూపంగా మాత్రమే కనబడుతుంది అందువల్ల కొడమళ్ళి' వంటిని శుద్ధమూలరూపాలు కానేకావు.

మామూలుగా కనిపించే రూపాల (surface forms) నుంచే రామారావుగారు సాధించే వ్యాకరణ సౌలభ్యం' ఏమిటో మరికొంచం వివర్ణంగా పరిశీలిద్దాం ఆయన చెప్పిన రకారం లకారమవుతుంది' అనే (ఏడో) సూత్రాన్ని చూద్దాం ఈ సూత్రం కొన్ని పదాలకు మాత్రమే వ ర్తిస్తుంది శబ్దస్వరూపాన్నిబట్టి (అంటే మామూలుగా కనిపించే శబ్దస్వరూపాన్నిబట్టి అని ప్రస్తుత వ్యాసక ర్త అనుకుంటున్నాడు) ఏ పదంలో ర ల అవుతుందో. ఏ పదంలో కాదో చెప్పలేం (1970) అని ఆయనే అంటారు ఉదాహరణకు వేళ్ళు, వేర్లు' అనే బహువచన రూపాలు మామూలుగా కనిపించే వేరు అనే రూపం నుండే వచ్చినాయి అయితే మామూలుగా కనిపించే ఒకే రూపం నుండి రెండురకాల బహువచన రూపాలను సాధించట మెట్లా? అనే ప్రశ్న ఉదయిస్తుంది దీన్ని తప్పించుకోటానికి అర్థాలు ఆథారంగా మూలార్థంలో వేరు అనీ పృథగర్థంతో వేరు అనీ రామారావుగారు చెప్పాల్సి వచ్చింది అంటే మూలార్థంలో వేరుకి బహువచనం వేళ్ళు అనీ పృథగర్థంతో వేఱుకి బహువచనం వేర్లు అనీ చెప్పాల్సి వచ్చింది బహువచన రూప నిష్పత్తిలో బహువచన

ప్రత్యయం ముందు' అని మాత్రమేగాకుండా, అర్థాన్ని గూడ చెప్ప వలసి వచ్చింది కాబట్టి ఈ ఉదాహరణలలో మామూలుగా కనిపించే రూపాలనుంచి బహువచన రూపాలు సాధించటానికి వీలు లేదనీ, వ్యాకరణ సౌలభ్యం కాదనీ అర్థమవుతుంది.

ఈ వ్యాసకర్త ప్రతిపాదనల ప్రకారం మూలార్థంలో 'వేరు' శబ్దం మూల రూపం 'వేర్' అని హలంతంగా ఉంటుంది. దీనికి బహువచన ప్రత్యయం 'ళు' చేరి, వ్యంజన సమీకరణ సూత్రం వల్ల 'వేళ్ళు' అనే బహువచన రూపం సాధ్య మౌతుంది పృథగర్థంలో 'వేరు' శబ్దం మూల రూపం 'వేరు' అనే అజంతం మాత్రమే ఈ అజం తతే వ్యంజన సమీకరణాన్ని నిరోధించేది: అచ్చుల మధ్య మూర్ధన్య లకారం అమూర్ధన్య మౌతుందనే సూత్రంవల్ల' 'వేరు+ళు—వేరు—లు, అయి హల్మధ్య స్వరలోప వికల్ప (మూడో) సూత్రం వల్ల వేర్లు' అనే వికల్ప రూపం వస్తుంది. ప్రాచీన రూపాలకు సరిపోయే మూల రూపాలను వ్యాకరణ సౌలభ్యం కోసం ప్రతిపాదించటం సహజమే ఈ మూలరూపాల ప్రతిపాదన భాషా లక్షణాన్ని పట్టుకోటానికేగాని, కేవలం సూత్ర రచనా సౌకర్యం కోసం కాదు అని స్పష్టమౌతుంది.

కింది ఉదాహరణల్లో బహువచన రూప సాధనలో జరిగే సంధి కార్యాలను పరిశీలిద్దాం

(d) కోటు+లు→*కోటులు/కోట్లు
(e) కోటు+లో→కోటులో/కోట్లో
(f) కొట్టు+లు → *కొట్టులు/కొట్లు
(g) కొట్టు+లో →కొట్టులో/కొట్లో

పై ఉదాహరణలన్నిటిలో ఉకారలోపానికి ఉన్న పరిసరాలు ఒకటే. రామారావుగారి ఉకారలోప నిత్య (ఎనిమిదో) సూత్రం ప్రవర్తిల్లితే d f-ఉదాహరణల్లో కోట్లు కొట్లు అనే సాధురూపాలు మాత్రమే వస్తాయి అదే సూత్రం e g- ఉదాహరణల్లో ప్రవర్తిల్లితే. 'కోట్లో ,కొట్లో' అనే వికల్ప సాధురూపాలను సాధించటానికి వీలు లేదు. అంటే రామారావుగారు వర్ణ సూత్రంగా పేర్కొన్న ఉపకార లోప నిత్యసూత్రం (ఎనిమిది) వర్ణ విధేయ సూత్రం కాదని తేలు తుంది అదికూడా పదాంశవిధేయ సూత్రమే అవుతుంది. ఉకారలోప వికల్ప (తొమ్మిదో సూత్రంవల్ల e g ఉదాహరణల్లో వికల్ప సాధు రూపాలను సాధించాలనుకొన్నా వీలుకాదు. ఎందుకంటే, నిత్య సూత్రంలో సూచించిన పరిసరాల్లో లోపించగా ఇతర పరిరాసల్లో మిగిలిన ఉకారం మాత్రమే వికల్ప సూత్రానికి విషయం కాబట్టి, ఫోస్ని అన్ని ఉదాహరణల్లోను ఏదో ఒక సూత్రాన్ని ప్రవర్తింపజేసినా అసమ్మత రూపాలు వస్తాయి వర్ణపరిసరాలు ఒకటే అయినా d f ఉదాహరణల్లో ఉకారలోప నిత్య (ఎనిమిదో) సూత్రం, e g ఉదా హరణల్లో ఉపకారలోప వికల్ప (తొమ్మిదో) సూత్రం ప్రవర్తిల్లు తుందని చెప్పాలి రామారావుగారు. దీన్ని తప్పించుకోటానికి ఉకార లోప వికల్ప (తొమ్మిదో) సూత్రాన్ని కూడా పదాంశ విధేయ సూత్రంగా గుర్తించాలి బహువచన ప్రత్యయం ముందు అని నిత్య సూత్రానికి, లో ప్రత్యయం ముందు అని వికల్ప సూత్రానికీ పదాంశ సంబంధమైన పరిసర నిర్దేశాలు చెయ్యాలి అంటే ఆయన పేర్కొన్న కొన్ని వర్ణవిధేయ సూత్రాలు నిజంగా వర్ణ విధేయ సూత్రాలు కావు అవి పదాంశ విధేయ సూత్రాలవుతై బహువచన రూప నిష్పత్తిలో అతి తక్కువ వర్ణ సూత్రాలనూ చాలా ఎక్కువ పదాంశ సూత్రాలనూ చెప్పవలసి వస్తోంది. వర్ణ పరిసరాలలో వివరించటానికి వీలున్నప్పుడు

పలానా అర్థంలో పలానా పదాంశం పరమైనప్పుడు- అని చెప్పటం వ్యాకరణ సౌలభ్యం కాదు అంతేగాక వికల్ప (తొమ్మిదో) సూత్ర పరిసరంలో మైనస్ నిత్య (తొమ్మిదో) సూత్రం అనికూడా రామారావుగారు చెప్పటం సమర్థనీయం కాదు.

ప్రస్తుత వ్యాసకర్త పేర్కొన్నట్టు ళు ని బహువచన ప్రత్యయంగా ప్రతిపాదించటంవల్ల పదాంశ విధేయ సూత్రాలను మొత్తంగా తొలిగించవచ్చు కోటు+ళు కొట్టు+ళు వంటి ఉదాహరణల్లో రెండు మూర్ధన్య వంజనాల మధ్య ఊర్ధ్వాచ్చు నిత్యంగా లోపిస్తుంది అనే (ఒకటో) సూత్రంవల్ల కోట్లు కోట్లు అనే బహువచన రూపాలను మాత్రమే సాధించవచ్చు ఇక కోటు+లో కొట్టు+లో అన్న ఉదాహరణల్లో హల్మధ్య స్వరలోప వికల్ప (మూడో) సూత్రంవల్ల 'కోటు-లో, కోట్లో కొట్టు-లో, కొట్లో అనే సమ్మత రూపాలు సాధ్యమౌతాయి అంతేగాక ఈ సూత్ర్యా ప్రయోగ వ్యాప్తి బహువచనానికి మాత్రమే పరిమితం కాకుండా తెలుగు సంధి లో కూడా సౌలభ్యాన్ని కలిగిస్తున్నది.

రెండు స్వరాలు లోపింప జెయ్యటానికి వీలున్న కింది పద సముదాయాల్లో ఏం జరుగుతుందో చూద్దాం :

(h) కట్ట+లు+లేవు →కట్టల్లేవు/*కట్లులేవు
(i) పన్ను+లు+లేవు →పన్నుల్లేవు/*పన్లులేవు
(j) పను+లు+లేవు→పనుల్లేవు/*పన్లులేవు

పై ఉదాహరణంలో ట్-ట్ మధ్య అకారంగాని న్-ల్ న్-ల్' 'ల్-ల్ మధ్య ఉకారంగాని వికల్పంగా లోపింపజెయ్య

వచ్చునంటారు రామారావుగారు h 1 ఉదాహరణల్లో 'ట్-ల్'మధ్య అకారాన్ని'స్న్-ల్ మధ్య ఉకారాన్ని లోపింపజేస్తే * కట్లులేవు. *పన్లు లేవు అనే అసాధు రూపాలు వస్తాయి. వీటిల్లో వికల్పత్వం పరసంధి కవకాశమిస్తుంది అని రామారావుగారు అంటారు కాబట్టి. పూర్వ సంధి మాత్రమే జరిగి కట్టల్లేవు పన్నుల్లేవు అనే రూపాలుమాత్రమే సాధ్యమౌతాయి. J ఉదాహరణలోకూడా వికల్పత్వంవల్ల పరసంధి జరిగితే 'పనుల్లేవు' అనే వ్యాకరణ సమ్మతరూపం వస్తుంది. కాని పూర్వసంధి జరగటంవల్ల వచ్చే పన్లులేవు అనేరూపం కూడా వ్యాకరణ సమ్మతమే J ఉదాహరణలో పూర్వపరసంధుల్లో ఏదైనా జరగొచ్చు వికల్పత్వం వల్ల పరసంధి బలీయం అని రామారావుగారు అనటంవల్ల పన్లు లేవు లాంటి వ్యాకరణ సమ్మత రూపాలను సాధించ వీలులేదు. దీన్నిబట్టి వారి ప్రతిపాదన సరైనది కాదు. h 1 ఉదాహరణల్లో పరసంధి బలీయమనీ J ఉదాహరణలో పూర్వ పరసంధుల్లో ఏదైనా జరగొచ్చుననీ, వారి వికల్ప సూత్రం నిర్ధరించలేదు. వ్యాకరణ సమ్మత రూపాలను కొన్నిటిని మాత్రమే సాధించగలిగి, మరికొన్నిటిని సాధించలేని ఇటువంటి (తొమ్మిదో) సూత్రాలను బలహీన (weak) సూత్రాలు అంటారు సమ్మతరూపాలను సాధించలేని ఈ సూత్రాన్ని సవరించాల్సిన అవసరం ఉంది.

తెలుగు క్రియలలోనే చాలా సూత్రాలకు శబ్దపరిమాణాన్ని నియమంగా గుర్తించాల్సి ఉంటుంది (1976) అంటారు రామారావు గారు అందుకు ఐదు ఉదాహరణలు ఇచ్చినారు వీటిలో మూడు తెలుగుకు సంబంధించినవి రెండు ఇతర ద్రావిడ భాషలకు చెందినవి. తెలుక్కు సంబంధించినంతవరకు ప్రత్యామ్నాయ ప్రతిపాదనలు చూపించవచ్చు.

మొదటిది తెలుగులో తకారాది ప్రత్యయాలు, అవ్యాది ధాతువులతర్వాత టకారాదిగా మారతై అన్నది వారే చెప్పినట్టు, ధాత్వంతనకారాన్ని మూలరూపాలలో ణ కారంగా ప్రతిపాదించి, టకారాది ప్రత్యయాలను సాధించవచ్చు దీనికి వారి ముఖ్యమైన అభ్యంతరం మూర్ధన్యతకు శ్వాసవర్ణం లొంగి నాద వర్ణం ఎదురు తిరగటానికి కారణమేమిటి? అన్నది కాని శ్వాస నాదవర్ణాల తేడా, ద్విరుక్తాద్విరుక్తవర్ణాలతేడా ఊర్ధ్వస్వరాలు ఊర్ధ్వేతరస్వరాలు అన్న తేడా సమీకరణంలో గుర్తించాల్సినవిషయాలు. తాడు-తాళ్ళు గుడ్డు-గుడ్లు నాటు-నాట్లు చెట్టు-చెట్లు పాట-పాటలు, పెట్టె-పెట్టెలు మొదలైన ఉదాహరణల బహువచనరూప సాధనలో అగ్రస్వరలోపం మాత్రమే సాధ్యమనీ అద్విరుక్త డకారం మాత్రమే శవర్ణం ముందు శకార మౌతుందనీ ద్విరుక్త డకారం కాదనీ ద్విరుక్తా ద్విరుక్త మూర్ధన్య శ్వాసవర్ణాలు సమీకరణానికి లోబడవని స్పష్టమౌతుంది అంటే శ్వాస వర్ణాలు, మూర్ధన్యలకారం ముందు డవర్ణంవలె, శకారం కావటం లేదన్నమాట నాదవర్ణమైనప్పటికీ ద్విరుక్తమైతే మూర్ధన్య శకారం కాదు ఇక్కడే మరో విషయం గమనించాలి. లకారం పూర్వపదాంత ముందుండి, డకారం పరపదాదిన ఉన్నా సమీకరణం జరగదు. పాలడబ్బా పాల్డబ్బా అవుతుందే తప్ప * పాళ్ళబ్బా కాదు డకారం పూర్వపదాంత మందున్నప్పుడే శకారానికి లొంగుతుందేగాని, పర పదాదిన ఉన్నప్పుడు లొంగదు కాని మూర్ధన్య వర్ణ సమీకరణం మాత్రం రెండువైపులా జరుగుతుంది. మూర్ధన్య వర్ణానికి పూర్వమం దున్న వర్ణమైనా పరమందున్న వర్ణమైనా మూర్ధన్యవర్ణంగా మారు తుంది. ఇది మూర్ధన్యవర్ణ సమీకరణం ప్రత్యేకత. కాబట్టి/అణ్+తా (ను)/లో తకారం పూర్వంలో ఉన్న మూర్ధన్యానునాసికాన్ని అనుస రించి అనురూప మూర్ధన్యవర్ణం (corresponding retroflex pho-

neme) (ట్)గా మారుతుంది అదే దకారం అయితే మారదు. వైగా ఈ రకమైన మార్పు కొండ పెంగో, కూఈ నాయకి పంటి ఇతర ద్రావిడ భాషలలో ఉన్నదని వారే ఆధారాలు చూపిస్తున్నారు. ఇది ద్రావిడ భాషలకు కొత్తా కాదు అసహజమైంది అంతకంటే కాదు. ఈ ప్రతిపాదనకు రామారావుగారు ఒప్పుకోనట్టయితే బహువచనరూప నిష్పత్తిలో స్వరపూర్వక డకారం మాత్రమే ల, న'లుగా మారి టకారం మారకపోవటానికి కారణమేమిటి? ఇక్కడ వారు శ్వాసనాద భేదం గుర్తించారన్నమాట. తెలుగు నామాలలో శ్వాసనాద భేదాలు గుర్తించి, తెలుగు క్రియలలో ఒప్పుకోకపోవటానికి కారణం కనిపించదు అజ్ పదాంత వ్యంజనానికి ఉకారం చేరి 'అజు అయి, రెండచ్చుల మధ్య జకారం నకారమయి అను అనే రూపం వస్తుంది. జకారాన్ని నకారంగా మార్చటం అసహజమేమీకాదు.

స్వరసమీకరణంలో కూడా మాత్రానియమం' అవసరం అంటారు రామారావుగారు. కోస్తాభాషలో ఆడు, పాడు వంటి ధాతువుల్లో అకారసమీకరణం జరిగి ఆడతాడు, పాడతాడు అనే రూపాలు వస్తాయి కాని వాగు లాంటి శబ్దాల్లో సమీకరణం జరిగితే *వాగతాడు వంటి అసాధు రూపాలు వస్తాయి ఆడు, పాడు వంటి ధాతువుల్లో అకార సమీకరణం జరిగి, వాగు వంటి ధాతువులో జరక్కపోవటానికి కారణం ఏమిటి? వీటిలో అకార సమీకరణాన్ని శబ్దపరిమాణాన్ని బట్టి చెప్పాలంటారు దీనికి కారణం వ్యావహారిక వ్యాప్తి (frequency) గాని, శబ్ద పరిమాణం కాదని చెప్పవచ్చు. మేడలు మేళ్ళు అనే బహువచన రూపాల్లో (అగ్రస్వరలోపానికి తోడు) అకారం లోపించి మేళ్ళు అనే వికల్పరూపం వస్తుంది అగ్రస్వరలోపం నిత్యం అయితే, అకార లోపం వికల్పం మూర్ధన్య వర్ణాల మధ్య స్వరలోపం అగ్ర స్వరాలకే పరిమితంకాక, మిగిలిన స్వరాలకు కూడా విస్తరించింది.

ఇట్లా విస్తరించిన సూత్రం వికల్పం ఇట్లాగే హ్రస్వాచ్చులు మాత్రమే కాకుండ ఆకారం కూడా స్వరసమీకరణానికి కారణభూతం అవుతుంది అంటే స్వరసమీకరణ సూత్రం కూడా విస్తరించింది. ఇది 'రాయలసీమ నెల్లూరివారి భాషలో సర్వత్రా జరుగుతుంది ఆడు, పాడు శబ్దాలకన్నా వాగు లాంటి శబ్దాల వ్యవహారిక వ్యాప్తి తక్కువ. అందుకు మరికొన్ని ఉదాహరణలు కూడా ఉన్నై. 'దున్నుతాను దుంతాను రూపాలు సాధువులు. కాని పన్నుతాను *పంతాను లో పంతాను అసాధురూపం అట్లాగే చెప్తాను సాధురూప మైన తప్తాను కాదు (రామారావు 1969) కోస్తాభాషలో వైన పేర్కొన్న అకార సమీకరణానికి కారణం వ్యవహారిక వ్యాప్తి అని చెప్పవచ్చు శబ్ద పరిమాణ నియమం అవసరం లేదు.

తెలుగు క్రియల అనంత రూపాలను కూడా రామారావుగారు చెప్పిన శబ్ద పరిమాణ నియమం ప్రసక్తి లేకుండా సాధించవచ్చు. అందుకు కావల్సిన వర్ణ సూత్రాలు ఇవి :

10 చ్ --→ య్/V-=

దిర్ఘ స్వర పూర్వకమైన పదాంత చకారం యకారమవుతుంది. తూచ్ అనే మూలరూపం ఈ సూత్రాన్ననుసరించి తూయ్ అని అవుతుంది యకారాంత పదాలచివర ఇకారం చేరుతుందనేది తెలుగులో సర్వసామాన్య సూత్రం దీంతో తూయి అనే రూపం ఏస్తుంది. ఇక రెండో రూపాన్ని కింది సూత్రం ద్వారా సాధించవచ్చు

11 S D ooooo $[V_1]$ $[Y_2]\neq_3$
Se ooooo $[V_1]$ $[YY_2](\neq_3)$

పదాంత యకారం ద్విత్వమై తత్పూర్వస్వరం హ్రస్వమౌతుంది అనే సూత్రాన్ననుసరించి తూయ్ తుయ్యి'గా మారుతుంది. ఇక అరుచ్' వంటి రూపాల సాధనకు కింది సూత్రం కావాలి.

12. చ్ → వ్ / V — ≠

హ్రస్వస్వర పూర్వక పదాంత చకారం వకారమౌతుంది అనే సూత్రంవల్ల అరుచ్' 'అరువ్ అయిన తర్వాత, పదాంతంలో ఉకారం చేరి 'అరువు' అవుతుంది. కడప మాండలికంలో అరచాకు' లాంటి రూపాలున్నై అంటే వారి భాషలో పన్నెండో సూత్రం లేదన్నమాట. కొండ, కూఈ భాషలలో 'శబ్దపరిమాణ నియతి' అవసరం అనే రామారావుగారి వాదనలను కాదనటానికి గాని అవుననటానికిగాని కావలసినంత పరిశీలన జరగలేదు అందువల్ల వాటి గురించిన చర్చ చెయ్యలేదు

ఈ విపులమైన పరిశీలనద్వారా మూర్ధన్య ళకార ఘటితమైన బహువచన ప్రత్యయ రూపాన్నే మూలరూపంగా ప్రతిపాదించవలసి ఉంటుందనీ కొడవళి' వంటి శబ్దాలలో మూలరూపంలోనే ళకారాన్ని ప్రతిపాదించటంవల్ల ఇప్పటి భాషలో సాధించిదగిన వ్యాకరణ ప్రయోజనాలున్నాయనీ, ఈ ప్రతిపాదనలకు చారిత్రకంగా కూడా బల ముందనీ రామారావుగారి సంధిసూత్రాలను యథాతథంగా అంగీకరిస్తే కొన్ని సాధురూపాలకు గతిలేకుండా పోతుందనీ ఆ సూత్రాలు సవరణను అపేక్షిస్తున్నాయనీ తేలుతుంది.

గ్రంథసూచి

1. చిన్నయసూరి, పరవస్తు బాల వ్యాకరణము
2. రామచంద్రరావు, సి. 1975 తెలుగు బహువచనం తెలుగు-4-44-51.
3. రామచంద్రరావు, సి 1976 తెలుగులో హల్మాథ్య స్వరలోపం అఖిల భారత భాషా శాస్త్రజ్ఞుల ఆరో సమావేశంలో చదివింది.
4. రామారావు, చేకూరి. 1970 తెలుగులో బహువచన రూపనిష్పత్తి భారతి సంపుటి 47, సంచిక - 6.
5. రామారావు చేకూరి 1976 మరోసారి తెలుగు బహువచనం భారతి సంపుటి 53, సంచిక - 12.

తెలుగులో స్వరసమీకరణం

తెలుగు స్వరసమీకరణం ఇంగ్లీషు Vowel harmony లేదా Vowel assimilation. ఒక పదంలో గాని పదాంశంలో గాని ఉన్న అచ్చు (లు) సమీపంలో ఉన్న వేరొక పదంలోగాని పదాంశంలో గాని ఉన్న అచ్చు (ల) ననుసరించి మారటాన్ని స్వరసమీకరణం అంటారు ఇట్లాగే హల్సమీకరణం కూడా ఉంది అంటే ఒక హల్లు పక్కనే ఉన్న వేరొక హల్లు ననుసరించి మారటం అన్న మాట. హల్సమీకరణానికి బహువచన రూప నిష్పత్తిలో చాలా ఉదాహరణలు దొరుకుతై గుడి' అనే ఏకవచన రూపాన్నుంచి బహువచన రూపం సాధించటానికి బహువచన ప్రత్యయం ళు ని చేర్చినపుడు గుడి + ళు అవుతుంది రెండు మూర్ధన్య వ్యంజనాల నడుమ ఊర్ధ్వచ్చు లోపిస్తుంది సూత్రం వల్ల గుడ్ + ళు' కాగా ళకార పూర్వమందున్న డకారం ళకారమగు అనే హల్సమీకరణ సూత్రం వల్ల గుళ్ + ళు → గుళ్ళు అవుతుంది.

ఇక స్వర సమీకరణం ఉరాలిక్ ఆల్టాయిక్ భాషల్లోనూ, టర్కిష్ ఇగ్బో భాషల్లోనూ ఇంకా కాశ్మీరీ, ఒరియా, బెంగాలీ భాషల్లోనూ ఉంది ప్రస్తుత వ్యాసంలో ప్రయత్నం తెలుగు స్వరసమీకరణం గురించి. ఉదాహరణకు దారి ఏకవచన రూపానికి బహువచన ప్రత్యయం ళు చేరగా రెండచ్చుల నడుమ అలఘులకారం లఘు లకారమగును సూత్రంవల్ల 'దారి+ళు → దారి+లు కాగా స్వర సమీకరణ సూత్రంవల్ల దారి' పదాంతమందున్న ఇకారం బహువచన

ప్రత్యయాంత ఉకారాన్ననుసరించి మారటంచేత 'దారు-లు' బహు వచన రూపం సాధ్యం ఇట్లా జరగటాన్నే స్వరసమీకరణం అంటారు.

స్వరసమీకరణం రెండు విధాలు.ఒకటి పద స్వర సమీకరణం. రెండోది ప్రత్యయ స్వర సమీకరణం. పదంలో ఉన్న అచ్చు ననుసరించి ప్రత్యయంలో ఉన్న అచ్చు మారితే పద స్వర సమీకరణం (Progressive vowel Assimilation) అనొచ్చు ప్రత్యయంలో ఉన్న అచ్చు ననుసరించి పదంలో అచ్చు (లు) మారితే ప్రత్యయ స్వర సమీకరణం (Regressive vowel harmony) అనొచ్చు. ఈ రెండు రకాల స్వరసమీకరణాలు తెలుగులో ఉన్నై.

వీటిని ఇంకా వివరంగా చెప్పుకోవాలంటే CoV రూపంగల ప్రత్యయంలో ఉన్న అచ్చు ననుసరించి, ప్రత్యేక వర్ణ పరిసరాల్లో, C_0V $(C_1 V)$ $C_1 V$ రూపంగల పదాది స్వరేతరాచ్చుల్లో జరిగే మార్పుల్ని పదస్వర సమీకరణం అనొచ్చు. ఇక్కడ C అంటే వ్యంజనం. V అంటే అచ్చు. తెలుగులో రెండచ్చులు వరసన ఉండవు. కాని రెండు మూడు వ్యంజనాలు ఉండొచ్చు. C_0 అంటే వ్యంజనం అసలు లేకపోవడంగానీ ఎక్కువగానీ ఉండొచ్చు. C_1 అంటే ఒక హల్లు తప్పక ఉండాలనీ అంతకన్నా ఎక్కువయినా ఉండొచ్చునని అర్థం. (C_1V) ఇట్లా ఉంటే, ఆ బ్రాకెట్లో ఉన్న వర్ణాలు ఉండొచ్చు. లేకపోవచ్చు. C_0V (C_1V) C_1Vని ఒకసారి C_0V C_1V C_1V అనీ, బ్రాకెట్లో వర్ణాలు తొలగిస్తే C_0V C_1V అనీ చెప్పుకోవాలి. ఈ వ్యాసంలో (తత్సమ తద్భవాల్లో) V అన్యదేశ్యాలనీ, సర్వనామాలనీ తీసుకోలేదు.

Library 36231

తెలుగు నామాల్లోనూ క్రియల్లోనూ స్వరసమీకరణం జరుగుతుంది పూర్వ వ్యాకర్తలు కొందరు స్వరసమీకరణం గురించి రాశారు. ఆధునిక భాషా శాస్త్రవేత్తల్లో భద్రిరాజు కృష్ణమూర్తి, కారుమూరి వి. సుబ్బారావు ముఖ్యులు. వీరిద్దరూ క్రియల్లో జరిగే స్వర సమీకరణాన్ని మాత్రమే రాశారు అందువల్ల వీరిద్దరి వ్యాసాల్ని తారతమ్య పరిశీలన కావిస్తే కొంతవరకు వీరి ప్రతిపాదనల్ని ఎందుకు కాదనాలో తెలుస్తుంది.

భద్రిరాజు కృష్ణమూర్తి Telugu Verbal Bases అనే పుస్తకంలో ఇట్లా అంటారు. (C) CV (CV) రూపం కలిగి రెండుమూడు మాత్రా పరిమాణం గల క్రియల మూలరూపాల్లో, రెండో మాత్రలోని ఉ, ఫైటనే ఉన్న మాత్రలోని ఇ' లేక 'ఏ' ముందు 'ఇ' గానూ, ఆ ముందు అ గానూ మారుతుంది దీన్నే సూత్రంలో కిందివిధంగా సూచించారు.

1 (a) (c)V Cu C– + (c) 1/ee → (c) VC1 – (c) 1/ee–

(b) (c)VCu C– + (c) $\breve{a}$ → (c)Vca–(c) $\breve{a}$–

పదాదిన వ్యంజనం ఉండొచ్చు లేకపోవచ్చు లేనప్పుడు స్వరాది పదం అవుతుంది. తర్వాత వ్యంజనం ఉండాలి. దానితర్వాత ఉకారంమీద మాట్లు. తరువాత ప్రత్యయంలో వ్యంజనం వికల్పం. వీటిని మీదట 'ఇ' గాని ఏ గాని ఉన్నప్పుడు, పదంలో ఉన్న ఉకారం 'ఇ' కారమవుతుంది. I (b)లో a కి అర్థం అకారం హ్రస్వంగానీ దీర్ఘంగానీ కావచ్చు. ప్రత్యయంలో హ్రస్వ లేదా దీర్ఘ అకార మున్నపుడు పదంలో ఉకారం అకారంగా మారుతుందని రెండో సూత్రానికి అర్థం

ఇక కారుమూరి వి. సుబ్బారావు ప్రత్యయ స్వర సమీకరణం ద్విమాత్రా సంఖ్యాక మూల రూపాల్లో మాత్రమే జరుగుతుందనీ, ఆది క్రియా ప్రత్యాయం మీద ఆధారపడి ఉంటుందనీ పదంలో రెండో మాత్రలోని అచ్చు క్రియా ప్రత్యయంలో ఉన్న అచ్చు ననుసరించి మారుతుందనీ, కాని క్రియా ప్రత్యయంలోని అచ్చు పదమూల రూపం రెండో మాత్రలోని అచ్చు ననుసరించదనీ అంటారు. ఇంకా స్వర సమీకరణం కలిగించే అచ్చులు ఇ,ఏ ఆలు అనీ ప్రత్యయాది వ్యంజనం స్వరసమీకరణ జరగనీయదనీ అంటారు.

పై ఇద్దరి వివరణల్ని పరిశీలిస్తే స్వరసమీకరణం ద్విమాత్రా సంఖ్యాక మూలరూపాల్లో మాత్రమేగాక త్రిమాత్రామూలరూపాల్లో కూడా జరుగుతుందని స్పష్టమవుతుంది. నామాల్ని కూడా పరిగణనలోకి తీసుకొనీ, భాష నంతటినీ దృష్టిలో ఉంచుకుంటే- ప్రత్యయాది వ్యంజనం స్వరసమీకరణం జరక్కుండా నిలుపుతుందనే వాదం నిలవదు. ఇద్దరూ పేర్కొన్న మరో అంశం 'దీర్ఘాచ్చులు కూడా స్వర సమీకరణానికి కారణభూతాలు' అనేది. కాని ప్రస్తుత వ్యాసంలో ఆది కాదని నిరూపించబడుతుంది. అంతేగాక ఒక్క హ్రస్వాచ్చులు 'ఇ-ఉ-ఆ'లు మాత్రమే స్వర సమీకరణం కలిగిస్తే ఇ-ఉ లు దానికి లోబడటం చేస్తే. అంటే హ్రస్వ ఊర్ధ్వ నిమ్నాచ్చులు మాత్రమే హ్రస్వ ఊర్ధ్వాచ్చుల్ని మారుస్తే సందర్భాన్నిబట్టి ఉదాహరణలు కోధనటానికి గల కారణాలు వివరిస్తాను:

కింది ఉదాహరణల్ను చూద్దాం :

అడుగు+ను+ఏమో

ఇందులో 'ను' లో ఉన్న ఉకారం 'దీర్ఘస్వర పరిసర మందున్న హ్రస్వాచ్చు లోపించును' సూత్రంవల్ల లోపించగా

అడుగు+న్+ఏమో

అవుతుంది. భద్రిరాజు కృష్ణమూర్తిగారి I(a) సూత్రాన్ననుసరించి పై ఉదాహరణలో స్వర సమీకరణం జరిగితే,

అడిగి+న్+ఏమో → *అడిగి-నేమో

కావాలి. కాని ఇది ఒప్పదు. మరో ఉదాహరణ చూద్దాం.

అడుగు+తా+ను

ఇది I (b) ననుసరించి

అడగ+తా+ను → *అడగ-తా-ను

కావాలి. ఇదికూడా ఒప్పదు. పై ఉదాహరణల్నించి, ఇంతకుముందే పేర్కొన్నట్లు, దీర్ఘాచ్చు-లు స్వరసమీకరణం కలిగించ వనేది స్పష్టం.

"ళు వర్ణంబు బహువచనంబు" అని 'తెలుగు బహువచనం (తెలుగు జనవరి-మార్చి 1975)' అనే వ్యాసంలో ప్రస్తుత వ్యాసకర్త ప్రతిపాదించటం జరిగింది. 'రెండచ్చుల నడుమ అలఘు లకారం, లఘు లకార మగును' సూత్రంవల్ల 'దారి+ళు'లో ఇ-ఉల మధ్య నున్న ళ కారం లకారమయి, 'దారు+లు' అవుతుంది. ఇప్పుడు స్వరసమీకరణ సూత్రంవల్ల దారి పదాంత ఇకారం, బహువచన ప్రత్యయంలో ఉన్న ఉకారాన్ననుసరించి ఉకారంగా మారుతుంది. దీనిచే 'దారు-లు' రూపం సిద్ధిస్తుంది. దీన్నిబట్టి ప్రత్యయాది వ్యంజనం స్వర సమీకరణాన్ని విరోధించదని తేలుతుంది, పై విధంగానే

'అడవు-లు' రూపం సాధ్యం. ద్విమాత్రా త్రిమాత్రా పదాల్లో పదాది స్వరం మినహా మిగిలిన ఇకారాలు ప్రత్యయ ఉకారాన్ననుసరించి మారినై. ఈ మార్పుల్ని సూత్రంలో కింది విధంగా చెప్పొచ్చు:

సూ (1)

ఇ $\rightarrow$ ఉ/హ$_0$. స్వ. హ$_1$—(హ$_1$—)+హ$_0$. ఉ

i $\rightarrow$ u/C_0 V C_1—(C_1—)+C_0u

కింది ఉదాహరణ కూడా చూద్దాం:

చెయ్యి+ము+అని+అను

ఇందులో ముందుగా 'అని' లోపించగా,

చెయ్యి+ము+అను

అవుతుంది. తెలుగులో రెండచ్చులు వరసన ఉండవు గనుక అను' ముందున్న 'ము'లోని ఉకారం లోపిస్తుంది.

చెయ్యి+మ్+అను

అవుతుంది 'చెయ్యి' పదాంత ఇకారం 'అను'లో అకారాన్ననుసరించి అకారమవుతుంది. 'చెయ్య—మ—ను' రూపం సిద్ధిస్తుంది. ఈ మార్పుల్ని సూత్రంలో:

సూ (2)

ఇ $\rightarrow$ అ/హ$_0$. స్వ. హ$_1$—(హ$_1$—)+హ$_0$. అ

i $\rightarrow$ a/C_0 V C_1—(C_1—)+C_0a

అయ్యుంటే పైవ్యుత్పత్తి ఉదాహరణలు ఇందుకు భిన్నంగా కనిపిస్తై "అబ్బాయి-లు, పొయ్-లు". వీటిలో స్వరసమీకరణం జరగటంలేదు అంటే పై సూత్ర పరిసరంలో ఉపధా వ్యంజనం యకారం కాకూడదు. ఇది ద్విరుక్తమైతే స్వరసమీకరణం జరుగుతుంది. 'పిడికిళ్ళు' పదాన్ని చూసినా పై చెప్పిన సూత్రాలకి అపవాదంగా ఉంది. స్వర సమీకరణ సూత్రం ప్రవర్తిల్లితే అది '*పిడుకుళ్ళు' అవుతుంది. కాని ఇది తప్ప ఇక్కడకూడ సరస్వమీకరణ సూత్రం ప్రవర్తిల్లరాదు. ద్విరుక్త లేక సంయుక్త వ్యంజనానికి పూర్వమందున్న దీర్ఘాచ్చు సరస్వ సమీకరణానికి లోబడదు 'పిడికిళ్ళు' పదంలో ద్విరుక్త అలఘు లకారం స్వర సమీకరణాన్ని నిరోధిస్తుంది. కాబట్టి 'ద్విరుక్త లేక సంయుక్త వ్యంజనం స్వ స.న్ని నిరోధిస్తుంది' అనే విధి (Constraint) ఆవసరం.

ఇప్పుడు ఈ కింది ఉదాహరణల్ని పరిశీలిద్దాం:

II (a) అడుగు
(b) అడుగు-తా-ను

III (a) అడిగి
అడిగి-నా

IV (a) అడగ-కు
(b) అడగ-మను

పై ఉదాహరణల్లో /అడుగ్/ మూలరూపం. ఇది 'హలవసానంబు నందుగాగ మంబగు' సూత్రంవల్ల 'అడుగు' అవుతుంది. 'అడుగు తా-ను'లో 'తా'లోని 'ఆ' వల్ల 'డు-గు'ల్లో ఉకారం అకారం కాలేదు. అయితే '*అడగ-తా-ను' అనే అసమ్మత రూపం వస్తుంది. అంచే దీర్ఘాచ్చులు స్వరసమీకరణం కలిగించవు.

ఇక మూడో ఉదాహరణ 'అడుగు+ఇ'లో అడుగు పదాంత ఉకారం లోపించగా 'అడుగు-+ ఇ' అయి స్వర సమీకరణ వల్ల 'అడిగి' అని అవుతుంది. ఇదే విధంగా 'అడిగినా' రూపం సాధ్యం. ఈ మార్పుని సూత్రంలో :

సూ (3) :

ఉ →ఇ/హ$_0$. స్వ. హ$_1$—హ$_1$ -)+హ$_0$ఇ

u→^{1}/C$_0$ V C$_1$—(C—)+C$_1$ ^{1}

(IV)లో ఉదాహరణల్ని పరిశీలిస్తే "అడుగు+అకు" అనే దాన్లో 'అడుగు' పదాంత ఉకారం లోపించి 'అడుగ్+అకు' అవుతుంది. 'అకు'లోని 'అ' ననుసరించి 'అడుగ్'లో ఉకారం అకారం అవుతుంది అందువల్ల 'అడగకు' సిద్ధిస్తుంది. ఇలాగే 'అడగమను'లోనూ జరుగుతుంది. ఈ మార్పులే సూత్రంలో-

సూ (4):

ఉ →అ/హ$_0$. స్వ. హ$_1$—(హ$_1$—)+హ$_0$అ

u→a/C$_0$ V C$_1$—(C$_1$-)+C$_0$ ఇ

ఈ కింది ఉదాహరణల్ని కూడా చూద్దాం :

V (a) /పాటు/ పాటు-కి
పాటు-కు

(b) /కొట్టు/ కొట్టు-కి
కొట్టు-కు

(c) /ఒడ్డు/ ఒడ్డు-కి
ఒడ్డు-కు

(d)	/సాలు/	సాలు-కి
		సాలు-కు
(e)	/కాల్/	కాలి-కి
(f)	/పేరు/	పేరు-కి
		పేరు-కు
(g)	/ఊర్/	ఊరి-కి
(h)	/అడుగు/	అడుగు-కి, అడుక్కి
		అడుగు-కు, అడుక్కు

పై ఉదాహరణల్ని చూస్తే ఒక సందేహం కలుగుతుంది. 'కి,కు'ల్లో ఏది మూలరూపం అనేది? 'కి'ని మూలరూపంగా గ్రహించటం వలన (1) పాటు మొదలైన రూపాల్లోని మొదటి రూపం పాటు-కి లాంటివి సాధించ వీలవుతుంది. (2) కాలు మొదలైన రూపాల్లో ఉండే ఒకే రూపం 'కాలి-కి' లాంటివి సాధించవచ్చు. అయితే ఔప విభక్తిక 'ఇ' కాకుండా ముందుగా చేరటంవల్ల 'కాలి' రూపం ఏర్పడి, దీన్ననుసరించి విభక్తి ప్రత్యయం 'కు' లోని 'ఉ' మారి ఉండొచ్చు అని అనటానికి అవకాశం ఉంది. కాని ఇందువల్ల పదాలన్నిటిని నామాలు, క్రియలు అని రెండుగా విభజించాల్సి వస్తుంది. అదీగాక నామాల్లో పద స్వర సమీకరణం, ప్రత్యయ స్వర సమీకరణం రెండూ జరుగుతాయనీ, క్రియల్లో ఒక ప్రత్యయ స్వరసమీకరణం మాత్రమే జరుగుతుందని చెప్పాల్సి వస్తుంది. 'కి'ని మూలరూపంగా తీసుకుంటే పై సమస్యలని సాధించ వీలవుతుంది.

ఇట్లా సాధించటానికి ముందుగా పదాలను గురించిన చర్చ కొంత అవసరం. దేశ్య పదాలు (Native Telugu elements)

కొన్ని అజంతాలు. కొన్ని హలంతాలు. చారిత్రకంగా ఈ విషయాన్ని నిరూపించటం జరిగింది. ఈ విభజనవల్ల (1) కొన్ని ము వర్ణాంత పదాల్లోని ము వర్ణ లోపాన్ని తత్పూర్వ స్వర దీర్ఘాన్ని సాధించటానికి, మరికొన్ని పదాల్లో అట్లా జరక్కుండా నిరోధించటానికి అవసరం. ఉదాహరణకు : పగడము - పగడాలు; ఏతము - ఏతాలు; ఉఱుము - ఉఱుములు; నడుము - నడుములు వీటినిబట్టి దేశ్యాల్లోనూ అన్యదేశ్యా (Borrowed items) ల్లోనూ మువర్ణ లోపము జరగటానికి జరక్కపోవటానికి వీలుంది. (2) హల్సమీకరణంలో కూడా ఈ విభజన అవసరం. సాధ్యం. ఈ ఉదాహరణ చూద్దాం:

'అడుగు+లోకి' అడిగి-నా'లో లాగ స్వరసమీకరణం జరిగితే '*అడిగి-కి' కావాలి, కాని ఇది సమ్మతం కాదు. అట్లాంటి పదాల్లో అనిష్ట రూపాలు సిద్ధించ కుండాలంటే-పదగత ఉకారం పర్వసమీకరణా నికి లోబడదని చెప్పాలి అంటే ఒక్క అగమ ఉకారం మాత్రమే లోబడుతుందని విదితమౌతుంది. పైగా పదగత ఉకారం వికల్పంగా 'కి'లో 'ఇ'ని 'ఉ'గా మారుస్తుంది. అంటే 'అడుగు-కి', రూపాలు సాధ్యమౌతై. ఇట్లాగే 'ఊర్' అనేది మూలరూపం. 'హల్లవసానంబునందుగాగమంబగు' సూత్రంచే 'ఊరు' అయి, దానిమీద విభక్తి ప్రత్యయం చేరి, స్వర సమీకరణంవల్ల 'ఊరి-కి' అవుతుంది. ఈ వివరణవల్ల పదాల్ని నామాలు క్రియలు, అని విభజించాల్సిన అవసరం లేదు (వికల్పంగా తప్ప).

పై చెప్పిన (1); (2), (3), (4) సూత్రాలను ఒకే సూత్రంలో కింది విధంగా చెప్పొచ్చు:

స్వరసమీకరణ సూత్రం

ఊర్ధ్వస్వరం $\rightarrow [\breve{\alpha}F]/C_0\ V(C_1—)\ C_1\text{-} + C_0[\breve{\alpha}F]C^1 \neq Y$

ఉపధా వ్యంజనం యకారం కాకూడదు పదగత-ఉకారం చివర ఉండ కూడదు.

పై సూత్రానికర్థం: 'ఇ లేదా ఉ'. [αF] స్థానంలో ఉండే 'ఇ,ఉ లేక అ' అచ్చుల నన్నుసరించి పదంలో మార్పై అని.

చివరగా (1) స్వరసమీకరణాన్ని కలిగించే అచ్చులు 'ఇ-ఉ-అ"లు మాత్రమే. (2) స్వరసమీకరణానికి లోబడే అచ్చులు 'ఈ-ఊ"లు మాత్రమే (3) కాని పదగత ఉకారం స్వర సమీకరణానికి లోబడదు. (4) ద్విరుక్త లేక సంయుక్త వ్యంజనాలకు పూర్వపు స్వరసమీకరణం జరగదు. (5) ప్రత్యయ వ్యంజనం స్వరసమీకరణాన్ని నిరోధించలేదు. (6) పురుష ప్రత్యయం (Personal marker) సకర్మక ప్రత్యయం (Transitive marker'చు') స్వరసమీకరణాన్ని నిరోధించలేవు. (7) దీర్ఘాచ్చులు స్వరసమీకరణానికి లోబడటంగానీ స్వరసమీకరణం కలిగించటంగానీ చెయ్యవు.

గ్రంథసూచి

1. భద్రిరాజు కృష్ణమూర్తి (1961), Telugu Verbal Bases—A Comparative and Descriptive Study : University of California Press, Berkely.
2. కారుమూరి వి. సుబ్బారావు (1971), Vowel Harmony in Telugu and Parenthesis and Infinite Rule Schemata Notations Papers from 7th Regional Meeting, Chicago Linguistic Society.
3. రామచంద్రరావు, సి. (1975) 'తెలుగు బహువచనం' తెలుగు-సంపుటి 4, సంచిక 1.

తెలుగులో హల్మధ్య స్వరలోపం

"మొదలి పదము తుదివర్ణము, వదలక వైపదము మొదలి వర్ణము, తోడన్, గదియగ సంధులు నాఁదగు" అని 'ఆంధ్ర భాషా భూషణం'లో కేతన, "ఆది శబ్దాంత వర్ణంబు నంత్యశబ్ద పూర్వ వర్ణంబుతోఁగూడఁ బొత్తుచేత సంధియగు" అని 'కావ్యాలంకార చూడామణి'లో విన్నకోట పెద్దన అన్నారు. 'తొల్కాప్పియం' అనే తమిళ భాషా వ్యాకరణంలో నాలుగు రకాల సంధులు పేర్కొనబడినై. వీటిని ప్రకారం ఒక రకమైన సంధిలో ఏ విధమైన మార్పు ఉండదు. వర్ణ సమీకరణం, ఆగమం, లోపం-మిగిలిన మూడురకాల సంధులు. లోపం వ్యంజన లోపం కావచ్చు. స్వరలోపం కావచ్చు. ప్రస్తుత వ్యాసం స్వరలోపానికి సంబంధించింది మాత్రమే. అందులోగూడా వ్యంజన పరిసరంలో లోపించే స్వరాలను గురించి పరామర్శించబడుతుంది. ఆధునిక భాషా శాస్త్ర పద్ధతుల్లో 'తెలుగునంధి' గురించి భద్రిరాజు కృష్ణమూర్తి (1957), కెలీ (1863), రామారావు (1970), విల్కిన్సన్ (1974) మొదలైనవారు వివిధ పత్రికల్లో ఇంగ్లీషులోనూ తెలుగులోనూ రాశారు. తెలుగులో హల్మధ్య స్వరలోపానికి సంబంధించిన సాధారణ సమస్యల్లో పూర్వం పేర్కొనిన విషయాలను కొన్నిటిని చర్చించటం ఈ వ్యాసోద్దేశం.

ప్రాతిపదికకు ప్రత్యయం పరమైప్పుడు గానీ, రెండు పదాల మధ్యగానీ, రెండు ప్రత్యయాల నడుమగానీ, ప్రత్యయం పదం మధ్యగానీ-సంది జరగొచ్చు. దీన్ని 'బహిస్సంధి (External Sandhi)'

అంటాము. వీటిల్లో ఒకటి బలీయమనిగాని, మరొకటి బలహీనమనిగాని చెప్పలేం. అయితే ఒక పద సముదాయం (Sequenee)లో లోపింప జెయ్యటానికి వీలున్న రెండు స్వరాల్లో, ఏ స్వర లోపం ముందుగా జరుగుతుందనే విషయం వ్యాసంలో వివరించబడుతుంది. ఏకపదంలో గూడ సంధి జరుగుతుంది. 'తరవాత-తర్వాత, పలుకు-పల్కు, కానుక-కాన్క, వెరుగు-వెర్గు, తూరుపు - తూర్పు, వంటివి ఇందుకుదాహరణలు. దీన్ని 'అంతస్సంధి (Internal Sandhi)' అంటాము.

తెలుగులో లఘు స్వరాలు మాత్రమే కింద సూచించిన వర్ణ పరిసరాల్లో లోపిస్తాయి.

1. రెండు హ్రస్వాచ్చులు వరసన ఉన్నప్పుడు, మొదటి అచ్చు లోపిస్తుంది.

   వాడు+ఎక్కడ → వాడెక్కడ.

2. దీర్ఘ స్వర పరిసరంలో లఘుస్వరం లోపిస్తుంది.

   వాడు+ఏడి → వాడేడి

   రా+అకు → రాకు

3. ఊర్ధ్వాచ్చు, రెండు మూర్ధన్య వర్ణాల నడుమ నిత్యంగా లోపిస్తుంది.

   కాటు+లు → కాట్లు

4. ఏ లఘు స్వరమైనా కొన్ని వ్యంజన వర్గాల మధ్య వికల్పంగా లోపిస్తుంది.

   దేని-ని → దేన్ని

   దారి-లో → దార్లో

ఈ వ్యాసం హల్లుల మధ్య లోపించే స్వరాలకు పరిమితం కాబట్టి, మూడు నాలుగు సూత్రాలను గురించి మాత్రమే ఇందులో చర్చించ బడుతుంది. 'ఱు'ని బహువచన ప్రత్యయంగా పేర్కొనటానికి గల కారణాలు 'తెలుగు బహువచనం (తెలుగు : జనవరి-మార్చి 1975) అనే వ్యాసంలో ఇవ్వబడ్డాయి. కింది ఉదాహరణలు చూద్దాం:

(a) మేడి+ఱు → మేఱ్లు*
గూడు+ఱు → గూఱ్లు

(b) కోటి+ఱు → కోట్లు
కోటు+ఱు → కోట్లు
దొడ్డి+ఱు → దొడ్లు
గుడ్డు+ఱు → గుడ్లు
ఉట్టి+ఱు → ఉట్లు
చెట్టు+ఱు → చెట్లు

(c) బండి+ఱు → బండ్లు/బఱ్ఱు
గుండు+ఱు → గుండ్లు/గుఱ్ఱు

(d) మేడ+ఱు → మేడలు/మేఱ్ఱు
కోడె+ఱు → కోడెలు/కోఱ్ఱు
కోట+ఱు → కోటలు/కోట్లు
ఈటె+ఱు → ఈటెలు/ఈట్లు

---

* మూర్ధన్య వ్యంజన సహిత సంయుక్తాక్షరంలో ఉన్న పరవ్యంజనం 'న్-ల్-ర్'ల్లో ఏదైనా, ఇదికూడా మూర్ధన్య వర్ణమౌతుంది. మూర్ధన్యాలుగా మారిన 'ఙ్-ఞ్-ఱ్-'లను రాతలో క్రమంగా 'న్-ల్-ర్' వత్తులగా రాస్తాం. ఉచ్చారణలో మాత్రం మూర్ధన్యాలుగానే ఉచ్చరిస్తాం.

(e) గుడ్డ+ఱు → గుడ్డలు
పెండె+ఱు → పెండెలు
ఎండ+ఱు → ఎండలు
తట్ట+ఱు → తట్టలు
పెట్టె+ఱు → పెట్టెలు
కంచె+ఱు → కంచెలు

a,b,c లలో ఇచ్చిన ఉదాహరణలు చూస్తే, డకారం గాని. టకారంగాని పూర్వంలో ఉండి, మూర్ధన్య ళ పర్ణం పరమైనప్పుడు అగ్రస్వరం ('ఇ' గానీ 'ఉ' గానీ) నిత్యంగా లోపిస్తుందని తేలుతుంది. అగ్ర స్వర లోపం తర్వాత అద్విరుక్త ధవర్ణం ళ వర్ణమౌతుంది. అదే ద్విత్వ క్తమైతే మూర్ధన్య ళకారం కాదు. ఇట్లాగే ద్విరుక్తా ద్విత్వ క్త టకారాలు కూడా సమీకరణానికి లోబడదు. కాని అనురూపాను నాసిక పూర్వకమైన ధవర్ణం (c-లో ఇచ్చిన ఉదాహరణలు) సమీకరణానికి లొంగవచ్చు. లొంగకపోనూ వచ్చు. అంటే ఈ పరిసరంలో సమీకరణం వికల్పంగా జరుగుతుంది. అదీగాక ఈ నిత్య సూత్రంవల్ల లోపించే అగ్ర స్వరానికి పూర్వంలో ఉన్న వ్యంజనాలు సంయుక్తం గాని ద్విరుక్తా ద్విత్వ క్తం గాని కావచ్చు. ఇకనుంచీ ఈ 'హల్మధ్యి స్వరలోని నిత్య సూత్రా'న్ని వ్యాససౌలభ్యం కోసం 'హస్వనిసూ' అని సంక్షిప్తంగా పేర్కొనబడుతుంది.

ఇక d, e- ఉదాహరణల్ని గూడా చూస్తే, అగ్రస్వరాలు మాత్రమే నిత్యంగా లోపిస్తాయనీ, సరిగ్గా ఆ పర్ణ పరిసరాల్లోనే ఊర్ధ్వేత రాచ్చులు లోపించవనీ తెలుస్తుంది. ఒకవేళ (d- ఉదాహరణల్లో) లోపించినా వికల్పంగా మాత్రమే లోపిస్తాయి. అదీ: అకార,

ఎకారాలకు ఇరువైపులా ఉన్న హల్లుల్లో ఏ ఒక్కటి ద్విరుక్తంగాని, సంయుక్తంగాని కానప్పుడే అవి వికల్పంగా లోపిస్తాయి. అంటే రెండు మూర్ధన్య వ్యంజనాల మధ్య ఊర్ధ్వేతరాచ్చు వికల్పంగా లోపిస్తుంది. హ్రస్వ స్వరం వికల్పంగా లోపించే వర్ణ పరిసరాల్లో ఇది ఒకటి మాత్రమే. ఈ 'హల్మధ్య స్వరలోప వికల్ప సూత్రం' ఇకనుంచీ 'హస్వవిసూ' అని పేర్కొనబడుతుంది. అయితే ఈ వికల్ప సూత్ర ప్రయోగం వల్ల వచ్చే 'మేడ' వికల్ప బహువచన రూపమైన 'మేళ్లు'కి, నిత్య సూత్రం వల్ల వచ్చే 'మేడి' బహువచన రూపమైన 'మేళ్లు'కి ఉచ్చారణలో భేదం ఉంది. 'మేడ' బహువచన రూపం 'మేళ్ళు'లో ఉన్న 'మే' లోని ఏకారం యా (ఇ) కారంగా ఉచ్చరింపబడుతుంది. 'మేడి' బహువచన రూపమైన 'మేళ్లు'లో ఉన్న 'మే'లో ఈ రకమైన ఉచ్చారణా భేదం లేదు. ఇటువంటి ఉచ్చారణా భేదాల్ని 'ధ్వని విధేయంగా' తెలుగు లిపిలో రాయటం కుదరదు గనుక వాటిని ఉచ్చారణా విధేయంగా చూపించటం లేదు.

'హస్వవిసూ' ప్రవర్తిల్లనప్పుడు 'రెండచ్చుల మధ్య అలఘు లకారం లఘులకారమౌతుంది, అనే సూత్రంవల్ల d,e. ఉదాహరణల్లో ఇచ్చినట్టు, మూర్ధన్యేతర వర్ణం అమూర్ధన్య మౌతుంది. అప్పుడు 'గడ-లు' వంటి బహువచన రూపాలు సాధ్యమౌతాయి. కింది ఉదాహరణల్లో బహువచన రూపసాధన చూద్దాం.

హస్వవిసూ

గుడి+ళు ——————→

శకార సమీకరణం

గుడ్+ళు ——————→

గుళ్+ళు → 'గుళ్లు'

హ్రస్వనిసూ

గుడ్డు+ళు ——————→

వ్యంజనలోపం

గుడ్డ్+ళు ——————→

గుడ్+ళు → 'గుడ్లు'

'హ్రస్వనిసూ' 'గుళ్ళు' రూపసాధనలో 'ళకార సమీకరణ' సూత్రానికి ముందూ, 'గుడ్లు' రూపసాధనలో 'వ్యంజనలోప' సూత్రానికి ముందూ, ప్రవర్తిల్లింది. 'ళ'కార సమీకరణ, వ్యంజనలోప సూత్రాలు రెండూ నిత్యసూత్రాలు. అదీగాక వీటి క్రమం నియతం. క్రమం మారితే అసాధురూపాలు నిష్పన్నమౌతాయి.

ఉదాహరణకు :

హ్రస్వనిసూ

గుడ్డు+ళు ——————→

వ్యంజన లోపం

గుడ్డ్+ళు ——————→

ళకార సమీకరణం

గుడ్+ళు ——————→

గుళ్+ళు → 'గుళ్లు' *

'వ్యంజనలోప' సూత్రం 'ళకార సమీకరణ' సూత్రం కన్నా ముందు ప్రవర్తిల్లటంవల్ల 'గుడ్డు'కు బహువచన రూపంగా *'గుళ్ళు' అనే అసాధురూపం వచ్చింది. 'ళకార సమీకరణ' సూత్రం ముందే ప్రవర్తిల్లితే, ఆ సూత్రం 'గుడ్డ్+ళ్ళు' అనే రూపంమీద ప్రవర్తిల్లటానికి

కావాల్సిన వర్ణ పరిసరాలు ఉండవు. పైన పేర్కొన్నటు వంటి అసమ్మత రూపాలను నిరోధించటానికి సూత్రాల క్రమాన్ని తప్పని సరిగా పాటించవలసి ఉంటుంది. అంటే ళకార సమీకరణ, వ్యంజన లోప సూత్రాల వరసని తిరగ వెయ్యటానికి వీలు లేదన్నమాట. సూత్రాల క్రమం మారటంవల్ల 'ళకార సమీకరణ' సూత్రం ప్రవర్తిల్లే రూపాల సంఖ్య పెరుగుతోంది. ఈ పెరిగిన రూపాలు వ్యాకరణ సమ్మతాలు కావు. అందుకని 'ళకార సమీకరణ' సూత్రం 'వ్యంజన లోప' సూత్రంకన్నా ముందు ప్రవర్తిల్లాలి. అంటే రెండు నియతక్రమ సూత్రాల్లో, రెండో సూత్రం మొదటి సూత్రంకన్నా ముందుగా ప్రవర్తిల్లటంవల్ల, మొదటి సూత్రం ప్రవర్తిల్లే రూపాల సంఖ్య పెరగటమే కాకుండా, ఆవి అసమ్మత రూపాలైతే, ఆ రెండు సూత్రాల సంబంధాన్ని Counter feeding relationship అంటారు. పైన నిర్దేశించిన క్రమంలో ప్రవర్తిల్లాల్సిన 'ళకార సమీకరణ, వ్యంజనలోప' సూత్రాల సంబంధం కూడా ఇదే. ఈ రెండూ నిత్య సూత్రాలు. వీటికన్నా ముందు హల్మధ్య స్వరలోప నిత్య సూత్రం (హస్వనిసూ) ప్రవర్తిల్లుతుంది.

ఇది ఇలా ఉండగా, విల్కిన్సన్ (1974) అనే ఆయన 'Language' లో "తెలుగు స్వరలోప సూత్రానికి ధ్వని విధి. (A Phonetic Constraint on Syncope rule in Telugu)" అనే పేరుతో రాసిన వ్యాసంలో సిద్ధాంతపరమైన ప్రతిపాదన ఒకటి చేశారు. అవసరాన్నిబట్టి సూత్రాల మీద కొన్ని నియమాల (constraints)ను విధించాల్సి ఉంటుంది. ఉదాహరణకు బాల వ్యాకరణంలో సంధి పరిచ్ఛేదంలో "ఆదేశ సరళములకు ముందున్న ద్రుతమునకు బిందు సంశ్లేషలు విభాషనగు" అనే సూత్రం తీసుకుందాం. ద్రుతానికి బిందు

సంశ్లేషలు విభాషగా రావటం సూత్ర విషయం. 'ఆదేశ సరళములకు ముందున్న' ద్రుతానికి మాత్రమే అని చెప్పటం, పై సూత్రం మీద ఉన్న విధి (constraint). ఈ ఆదేశ సరళాలనేవి ముందే చెప్పబడిన "ద్రుత ప్రకృతికము మీది పరుషములకు సరళములగు" అనే సూత్రం వల్ల సాధింపబడినవి. ముందు సూత్రం సాధించిన రూపాలు తర్వాతి సూత్రానికి విషయాలవుతున్నై. అంటే 'ఆదేశ సరళములకు ముందు' అనేదాన్ని ఆ సూత్రం మీద విధించబడిన 'సాధక విధి (derivational constraint)' అంటారు. ఇదే విధంగా కొన్ని నియత క్రమ సూత్రాల్లో ముందుగా ప్రవర్తిల్లవలసిన సూత్రాలు ఎట్లా ప్రవర్తిల్లవలసిందీ వాటి తర్వాత ప్రవర్తిల్లే సూత్రాలు సాధించిన ధ్వని రూపాలమీద ఆధారపడి ఉంటుంది. మొదటి సూత్రాల మీద ఉండే ఈ తర్వాతి సూత్రాల ప్రభావాన్నే ధ్వనివిధి (Phonetic constraint) అని విల్కిన్సన్ అంటారు. ఈ సూత్రాలన్నీ నిత్య సూత్రాలై ఉండాలని కూడా అంటారు.

'లేడి+లు, వాడి+ని' అనే ఉదాహరణల్లో ముందుగా హల్లుల మధ్య స్వరాలు లోపించి, 'లేడ్+లు, వాడ్+ని' అనే రూపాలు వస్తాయి. 'డకారానికి పరంగా ఉన్న వకార లకారాలు మూర్ధన్య ధ్వనులవుతై' అనే సూత్రంవల్ల పై రూపాలు 'లేడ్+ళు, వాడ్+ణి', అని అవుతై. చివరగా శకార ణకారాలకు పూర్వమందున్న డకారం వరసగా శకార ణకారాలుగా మారి, 'లేళ్లు, వాణ్ణి' అనే రూపాలు సాధ్యమౌతాయి. ఈ ఉదాహరణల్లో కావాల్సిన-

5. హల్మధ్య స్వరలోప సూత్రం,
6. మూర్ధన్య సమీకరణ సూత్రం,
7. మూర్ధన్య వ్యంజన సమీకరణ సూత్రం,

ఈ మూడు సూత్రాలు ఆదే క్రమంలో ప్రవర్తిల్లుతై. అదీగాక ఈ మూడూ నిత్య-సూత్రాలు. పై ఉదాహరణల్లో సమస్యేమీలేదుగాని, రెండచ్చులను లోపింప జెయ్యటానికి వీలున్న పద సముదాయా (Sequences) ల్లో పెద్ద చిక్కు ఏర్పడుతుంది, 'లేడి+ల+ని' అనే ఉదాహరణలో పూర్వ (డ్-ల్ మధ్య ఇకారం) పర (ల్-న్ మధ్య అకారం) స్వరాల్లో దేన్నైనా 'హల్మధ్య స్వరలోప సూత్రం'వల్ల నిత్యంగా లోపింప జెయ్యవచ్చు. అయినప్పుడు ఏ స్వరలోపం జరుగుతుంది? పూర్వ స్వరం లోపిస్తుందా? పర స్వరం లోపిస్తుందా? ఇదీ ప్రధానమైన ప్రశ్న. ముందుగా పూర్వ స్వరలోపం జరిగిందని. మూర్ధన్య సమీకరణ, మూర్ధన్య వ్యంజన సమీకరణ సూత్రాలుకూడా ప్రవర్తిల్లి 'లేళ్లని' అనే సాధురూపం నిష్పన్నమౌతుంది. కాని పర స్వరలోపం జరిగితే '*లేడుల్ని' అనే అసాధురూపం వస్తుంది. అంటే ఇట్లాటి సన్నివేశాల్లో 'హల్మధ్య స్వరలోప సూత్రం' వల్ల పూర్వస్వర లోపాన్ని మాత్రమే జరగనిచ్చి, పరస్వరలోపాన్ని నిరోధించాల్సి ఉంది. ఈ పర స్వర లోపం వల్ల వచ్చే అసాధురూపాలను నిరోధించటానికి 'హల్మధ్య స్వరలోప సూత్రం' మీద ఒక విధి (Constraint) అవసరమౌతుంది. 'మూర్ధన్య వ్యంజన సమీకరణ సూత్రం' వల్ల వచ్చే ధ్వని రూపా (Phonetic outputs) లను 'హల్మధ్య స్వర లోప సూత్రం' మీది విధిగా విల్కిన్సన్ పేర్కొన్నారు. ముందు ప్రవర్తిల్లవలసిన సూత్రం ఎట్లా ప్రవర్తిల్లవలసిందీ దాని తర్వాత ప్రవర్తిల్లే సూత్రం మీద ఆధారపడి ఉంటుంది. అంటే 'హల్మధ్య స్వరలోప సూత్ర' ప్రవర్తనను 'మూర్ధన్య వర్ణ సమీకరణ సూత్రం' నిర్దేశిస్తుంది.

'లేడి+ల+ని, వాడి+ని+లాక్కో' అనే రెండు ఉదాహరణలను విల్కిన్సన్ ఇచ్చారు. 'మూర్ధన్య వ్యంజన సమీకరణ సూత్రం' ప్రవర్తిల్లటానికి ఏ స్వరలోపంవల్ల మార్గం సులభమౌతుందో, ఆ స్వరం మాత్రమే 'హల్మధ్య స్వరలోప సూత్రం'వల్ల ముందుగా లోపిస్తుందనేది విల్కిన్సన్ ప్రతిపాదన. అంటే 'హల్మధ్య స్వరలోప సూత్రం' మీద ఈ 'మూర్ధన్య వర్ణ సమీకరణ సూత్ర' ప్రభావాన్ని (effect) ధ్వని విధి (Phonetic constraint) అని విల్కిన్సన్ పేర్కొన్నాడు. పై ఉదాహరణల్లో పరసంధి జరిగితే 'మూర్ధన్య వ్యంజన సమీకరణ సూత్రం' ప్రవర్తిల్లాల్సిన అవసరం లేదు. పూర్వసంధి జరిగితేనే 'మూర్ధన్య వ్యంజన సమీకరణ సూత్రం' ప్రవర్తిల్లటానికి మార్గ మేర్పడుతుంది. అందువల్ల పూర్వసంధి మాత్రమే జరుగుతుంది.

పూర్వసంధి		పరసంధి
	స్వరలోపం (5) సూ॥	
లేడి+ల+ని; వాడి+ని+లాక్కో	←	లేడి+ల+ని వాడి+ని+లాక్కో
	మూ.స. (6) సూ॥	
లేడ్+ల+ని; వాడ్+ని+లాక్కో	→	లేడి+ల్+ని వాడి+న్+లాక్కో
	మూ.వ్యం.స (7) సూ॥	
లేడ్+ళ+ని, వాడ్+ణి+లాక్కో	→	
లేళ్లని, వాణ్ణిలాక్కో;		'*లేడుల్ని, *వాడిన్లాక్కో'

ఇల్లాంటి ఉదాహరణల్లో ఏ సర్వలోపం జరగవలసిందీ నిర్ణయించేది తర్వాత ప్రవర్తిల్లే 'మూర్ధన్య వ్యంజన సమీకరణ సూత్రం'

'హల్మధ్య స్వరలోప సూత్రం' మీద ఈ సూత్ర ప్రభావమే 'ధ్వని విధి.' ఇది విల్కిన్సన్ వాదం.

దీనికంతటికీ కారణం 'లు'ని బహువచన ప్రత్యయంగా విల్కిన్సన్ పేర్కొనటం. దీన్ననుసరించి హల్లుల మధ్య హ్రస్వ స్వరం నిత్యంగా లోపిస్తుందనే నిర్ణయానికి ఆయన వచ్చారు. కాని తెలుగులో హల్లుల మధ్య హ్రస్వస్వరం నిత్యంగా మాత్రమేగాక, వికల్పంగా కూడా లోపిస్తుంది. 'పని+లు' అనే ఉదాహరణకు 'పను+లు, 'పన్లు' అనే రెండు సాధురూపాలున్నై. అందువల్ల ఈ పరిసరంలో హ్రస్వస్వరలోపం వికల్పమేగాని, నిత్యంకాదు. అంటే తెలుగులో నిత్య, వికల్ప స్వరలోప భేదాల్ని గుర్తించలేకపోవటంవల్ల విల్కిన్సన్ 'ధ్వనివిధి' ప్రతిపాదన చెయ్యాల్సివచ్చింది. ప్రస్తుత వ్యాసకర్త ప్రతిపాదనల ప్రకారం 'ఱు'ని బహువచన ప్రత్యయంగా గ్రహిస్తే 'ధ్వని విధి' అవసరం ఉండదు. 'లేడి+ళ+ని' అనే ఉదాహరణలో 'రెండు మూర్ధన్య వ్యంజనాల నడుమ అగ్రస్వరం నిత్యంగా లోపిస్తుంది' అనే సూత్రాన్ననుసరించి 'లేడ్+ళ+ని' అయి, మూర్ధన్య వర్ణసమీకరణం జరిగి 'లేళ్లని' అనే సాధురూపం మాత్రమే వస్తుంది. ఇక 'వాడి+ని+లాక్కో' అనే ఉదాహరణలో 'వాడిని-ని-లాక్కో' అనే ఏ స్వరలోపం జరగని రూపంతోపాటు. 'వాణ్ణిలాక్కో' 'వాడిన్లాక్కో' అనే మరి రెండు వ్యాకరణ సమ్మత రూపాలుండగా 'వాణ్ణి లాక్కో' అనేది ఒక్కటే సాధురూపం అని విల్కిన్సన్ అనుకొన్నారు. విషయసేకరణ సరిగా లేకపోవటం దీనికి కారణం కావచ్చు. వీటన్నిటివల్ల విల్కిన్సన్ ప్రతిపాదించిన 'ధ్వని విధి' అనవసరం. అసహజం. ప్రస్తుత వ్యాసకర్త ప్రతిపాదనల ప్రకారం కొన్ని పద సముదాయాల్లో లోపింపజెయ్యటానికి వీలున్న

రెండు స్వరాల్లో ఏ స్వరలోపం జరుగుతుందనే ప్రశ్నకు సమాధానం ముందు ముందు విపులంగా చర్చించబడుతుంది.

అగ్రస్వరాలు (ఇకార ఉకారాలు) మాత్రమే మూర్ధన్య వర్ణ పరిసరాల్లో నిత్యంగా లోపిస్తాయి. ఆ పరిసరాలను కింది పట్టికలో స్పష్టంగా చూపించవచ్చు.

$C_2 \rightarrow$	ట్	డ్	ళ్
C_1 ట్	O	O	X
డ్	O	O	X
ళ్	—	—	X

'ట్, డ్' వర్ణాలు తెలుగులో పదాదిన అంతగా కానరావు. కాని డబ్బు టక్కరి - వంటి పదాలు, బహుళా అన్యదేశాలు ఉన్నాయి. బహువచన ప్రత్యయం 'ఱు' ఒకటి మాత్రం ఉంది. టకార డకారాలు పదాంతంలో ఉన్నాయి. ళ కారాంత పదాలు ఉన్నట్టు కనిపించవు గాని, కొన్ని వ్యాకరణ ప్రయోజనాల కోసం 'మొసళి, తిరుగళి' వంటి మూలధాతువుల్లో మూర్ధన్య లకారం ప్రతిపాదించబడిన పదాలున్నాయి. 'ట్-ట్, ట్-డ్, డ్-ట్, డ్-డ్' వర్ణపరిసరాల్లో అగ్ర-స్వరలోపం వికల్పంగా జరుగుతుంది. ఉదాహరణకు: 'వాడు + టక్కరి → వాట్టక్కరి, వాడి+డబ్బు → వాడ్డబ్బు' మొదలైనవి. ఈ పరిసరాలు పై పట్టికలో O గుర్తుతో సూచింపబడ్డాయి. 'ళ్-ట్, ళ్-డ్' వర్ణ పరిసరాలు తెలుగులో లేవు. ఇవి '—' గుర్తుతో సూచింపబడ్డాయి. ఇక X గుర్తుతో సూచించిన వర్ణ పరిసరాలను a,b,c ఉదాహరణల్లో చూడొచ్చు. ఈ పరిసరాల్లో మాత్రమే అగ్రస్వరాలు నిత్యంగా

లోపిస్తాయి. ఈ హల్మధ్యస్వరలోప వికల్ప సూత్రం (హస్వనిసూ) కింది విధంగా ఉంటుంది:

R-1. అగ్రస్వరం → ϕ/(వ్యం) మూర్ధన్యవ్యంజనం-+మూ. ళకారం ϕలోపానికి+పదాంశావధికి సంకేతాలు-అంటే ఈ పరిసరంలో ఉండే సూత్రాదిని పేర్కొన్న వర్ణం అని అర్థం.

ఊర్ధ్వాచ్చు పై సూత్రంలో సూచించిన వర్ణ పరిసరాల్లో, పూర్వంలో ఉన్న వ్యంజనం ద్విరుక్తమైనా, సంయుక్తమైనా నిత్యంగా లోపిస్తుందనీ, ఊర్ధ్వేతరాచ్చు ఆ పరిసరాల్లోనే పూర్వపరవ్యంజనాలు ద్విరుక్తంగానీ సంయుక్తంగానీ, కానప్పుడే వికల్పంగా లోపిస్తుందనీ చూశాం. హ్రస్వస్వరం వికల్పంగా లోపించటాన్ని సూత్రంలో కింది విధంగా చూపించవచ్చు:

R-2 (a) హ్రస్వస్వరం → ϕ మూ. వ్యం - + ళకారేతర మూ. వ్యం.

(b) ఊర్ధ్వేతర హ్రస్వస్వరం ϕ / మూ. వ్యం + ళకారం.

వికల్పసూత్రాన్ని గురించి సమగ్రంగా పరిశీలించేముందు గమనించాల్సిన విషయమొకటుంది. 'మేడ-లు, మేళ్ళు' రూపాలను రెండు విధాల సాధించవచ్చు. 'మేడ+ళు' అనే మూలరూపం మీద 'రెండచ్చుల మధ్య మూర్ధన్య ళకారం అమూర్ధన్యమవుతుంది' అనే సూత్రం ప్రవర్తిల్లటం వల్ల 'మేడ-లు' అనే ఒక బహువచన రూపం సాధ్యమౌతుంది. దీని మీద హల్మధ్యస్వరలోప వికల్ప సూత్రం

మూర్ధన్య సమీకరణ, అలఘు ళకార సమీకరణ సూత్రాలు - ఆదే క్రమంలో ప్రవర్తిల్లి 'మేళ్ళు' అనే వికల్ప సాధురూపం నిష్పన్నమౌతుంది. 'మేడ+ళు' మూలరూపంనుంచి కూడా సాధించవచ్చు.'రెండు మూర్ధన్య వర్ణాలమధ్య ఊర్ధ్వేతరాచ్చు వికల్పంగా లోపిస్తుంది' అనే (R-2 (a) సూత్రంవల్ల అకారం లోపించి 'మేడ్+ళు' అని వచ్చే రూపాంతరంమీద అలఘుళకార సమీకరణసూత్రం ప్రవర్తిల్లి 'మేళ్ళు' అనే రూపం వస్తుంది. కింద ఇచ్చిన ఉదాహరణల్లో కొన్ని అన్యదేశ్యాలు (borrowed items) కూడా ఉన్నాయి. అట్లాంటి దేశ్యపదాలుంటే స్వరలోపం వికల్పంగా జరుగుతుందని ఉద్దేశించి చెప్పటానికి మాత్రమే వాటిని ఇవ్వడం జరిగింది.

క్,గ్-క్,గ్ : ఒక-కాయ/ఒక్కాయ
వెలగ-కాయ/వెలక్కాయ
పిరికి-గుండె/పిరిగ్గుండె
తరుగ-గాఉంది/తరుగ్గాఉంది.

చ్,జ్ - చ్,జ్ : చూచి చెప్పు/చూచ్చెప్పు
జాజి-చెట్టు/జాచ్చెట్టు
గాజు-జాడి/గాజ్జాడి

ట్,డ్-త్,ద్ : పాడతాడు/పాడ్తాడు
పాడదాం/పాడ్దాం
వాటితో/వాట్తో
వాడితో/వాడ్తో

(త్, ద్ పూర్వవర్ణాలై ట్, డ్ పరవర్ణాలైతే హ్రస్వస్వర లోపం జరగదు).

ట్,డ్-న్,ల్,ర్ : వాటిని/వాట్ని
మూటలో/మూట్లో
మూటరాదు/మాట్రాదు
పాడను/పాణ్ణు
చూడలేదు/చూళ్ళేదు
మూడురోజులు/మూడ్రోజులు
వినటం/వింటం
కానిడబ్బు/కాన్డబ్బు
కాలటం/కాల్టం
పాలడబ్బా/పాల్డబ్బా
మారటం/మార్టం
తారుడబ్బా/తార్డబ్బా

త్,ద్-చ్,జ్,త్,ద్ : ఈతచెట్టు/ఈచ్చెట్టు
పాతజల్లెడ/పాజ్జల్లెడ
పాతతలుపు/పా త్తలుపు
నూతిదగ్గర/నూద్దగ్గర
గేదెచర్మం/గేచ్చర్మం
పదిజతలు/పజ్జతలు
పాదుతవ్వు/పా త్తవ్వు
గదిదగ్గర/గద్దగ్గర
గాజుతో/గాజ్తో

బూజుదులుపు/బూజ్దులుపు
తూచితేరా/తూస్తేరా

వ్,బ్-త్,ద్,వ్,బ్,మ్ :
చూపుతాను/చూప్తాను
ఆపుదాం/ఆప్దాం
వేపపువ్వు/వేప్పువ్వు
పసుపుబట్టలు/పసుబ్బట్టలు
కలుపుమొక్కలు/కలుప్మొక్కలు
గులాబిమొగ్గ/గులాబ్మొగ్గ
జేబుబరువై ంది/జేబ్బరువై ంది
జలుబు పట్టింది/జలుప్పట్టింది

'త్-వ్, త్-బ్, ద్-వ్, ద్-బ్' సంయుక్త వర్ణాలు తెలుగులో లేవు.

మ్-మ్ : పాముమీద/పామ్మీద

న్, ల్, ర్ - న్; ల్, త్, ద్ :
దానితో/దాంతో
నూనెదీపం/నూందీపం
కానరావు/కాన్రావు
పనిలేదు/పన్లేదు
దానిని/దాన్ని
పాలతపేల/పాల్తపేల
తలదువ్వు/తల్దువ్వు
పాలరాయి/పాల్రాయి

పులులు/పుల్లు
తలనూనె/తల్నూనె
చేరదాం/చేర్దాం
చేరతాం/చేర్తాం
వారురారు/వార్రారు
మారలేదు/మార్లేదు
ఎవరిని/ఎవర్ని

'త్, ద్-న్, ల్, ర్' వ్యంజనాల మధ్య స్వరలోపం జరగదు
న్, ల్, ర్ - చ్, జ్ : పనిచెప్పు/పంజెప్పు

వినిజరుగు/వింజరుగు
పిల్లలచదువు/పిల్లల్చదువు
వాలుజడ/వాల్జడ
పేరుచెప్పు/పేర్చెప్పు

పై ఉదాహరణల్లో పేర్కొన్న పరిసరాల్లో హ్రస్వస్వరాలు వికల్పంగా లోపిస్తాయి, సూత్రంలో కింది విధంగా చూపించవచ్చు:

R-2 (c) హ్రస్వస్వరం—'→∅ | సవర్గ వ్యంజనాల మధ్య
దంతమూలీయ దంత్యాల మధ్య
దంతమూలీయ తాలవ్యాల మధ్య
ఉభయోష్ఠ్య దంత్యాలమధ్య
మూర్ధన్య దంత్యాలమధ్య
*దంతతాలవ్యాల మధ్య
*మూర్ధన్య దంతమూలీయాల మధ్య

లోపించే స్వరానికిరువైపులా ఉన్న వ్యంజనాల్లో ఏదీ సంయుక్తంగానీ, ద్విరుక్తంగానీ కాకూడదు. కాని పూర్వవ్యంజనమైన మూర్ధన్యవ్యంజనం ద్విరుక్తమైనా, సంయుక్తమైనా హ్రస్వస్వరలోపం జరుగుతుంది. ఒక పదసముదాయంలో మూర్ధన్యవర్ణ పూర్వక సంధి కన్నా సూత్రంలో సూచించిన మూర్ధన్యేతర వర్ణ ఘటిత సంధులు బలీయం. నక్షత్రం మార్కుతో సూచించిన వర్ణపరిసరాల్లో క్రమ వ్యత్యయం జరిగినా స్వరం లోపిస్తుంది. మిగిలిన పరిసరాల్లో క్రమ వ్యత్యయం జరిగితే స్వరం లోపించదు. ఈ విషయాలను ఒక్కొక్కటి పరిశీలిద్దాం:

F. గుడి-లో → గుళ్ళో
కోటు-లో → కోట్లో
కోటి-లో → కోట్లో
మెడ-లో → మెళ్ళో
పాడె-లో → పాళ్లో
కోట-లో → కోట్లో
ఈటె-లో → ఈట్లో
గుడ్డు-లో → గుడ్లో
గుండు-లో → గుండ్లో
దొడ్డి-లో → దొడ్లో
బండి-లో → బండ్లో
చెట్టు-లో → చెట్లో
దంటు-లో → దంట్లో
ఉట్టి-లో → ఉట్లో
కంటి-లో → కంట్లో

గుడ్డ-లో→గుడ్లో
ఎండ-లో→ఎండ్లో
పెండె-లో→పెండ్లో
తట్ట-లో→తట్లో
గంట-లో→గంట్లో
పెట్టె-లో→పెట్లో

పై ఉదాహరణల్నిబట్టి హల్మధ్యస్వరలోప వికల్ప సూత్రాని కున్న అపవాదం స్పష్టమౌతుంది. హ్రస్వస్వరానికి పూర్వంలో ఉన్న మూర్ధన్యవ్యంజనం సంయుక్తమైనా, ద్విరుక్తమైనా, పరవర్ణం లకార మైనప్పుడు, హ్రస్వస్వరం వికల్పంగా లోపిస్తుంది. పైన పేర్కొన్న సాధారణ హల్మధ్య స్వరలోప వికల్పసూత్రంమీద ఉన్న 'పూర్వపర వ్యంజనాలు అసంయుక్తంగాని అద్విరుక్తంగాని కావాలి' అన్న విధి కిది అపవాదం.

(g) పను-లు/పన్లు
పులు-లు/పుల్లు
దారు-లు/దార్లు

(h) *పన్ను-లు/*పన్లు
పుల్ల-లు/*పుల్లు
కర్ర-లు/*కర్లు

---

* కాని 'గొర్రె' అనే ఏకవచన రూపానికి 'గొర్రెలు, గొర్లు' అనే రెండు బహువచన రూపాలున్నై.

అద్విరుక్త వర్ణాలు అంతంగా వున్న (g) ఉదాహరణల్లో వికల్ప రూపాలు సాధ్యంగాని, ద్విరుక్తవర్ణాలు అంతంగా ఉన్న (h) ఉదాహరణల్లో వికల్పరూపాలు వ్యాకరణ సమ్మతాలు కావు. ఇందుకే వికల్పంగా లోపించే హ్రస్వస్వరానికి పూర్వంలో ఉన్న మూర్ధన్యేతర వర్ణం ద్విరుక్తంగాని, సంయుక్తంగాని కాదని పేర్కొన్నది. హ్రస్వ స్వరలోపం తర్వాత మరికొన్ని సూత్రాలు ప్రవర్తిల్లుతై. వాటిని చూద్దాం.

హస్యవిసూ

అడగ+కు ——————→

అడగ్+కు→ 'అడక్కు'.

ఈ ఉదాహరణలో 'హ్రస్వవిసూ' ప్రవర్తిల్లిన తర్వాత, పర వర్ణంగా ఉన్న సరళం దానికి పరంగా ఉన్న పరుషవర్ణాన్ననుసరించి పరుషంగా మారుతుంది.

హస్వవిసూ

చెరుకు+గడ——————→

చెరుక్+గడ→'చెరుగ్గడ'.

ఈ ఉదాహరణలో పరపదాది గకారాన్ననుసరించి, మొదటి పదాంత క్రకారం గకారమైంది అంటే శ్వాసనాద సమీకరణాలు విలోమం (Regressive)గా మాత్రమే జరుగుతాయి. కాని 'పాట - నాకు-రాదు' అనే ఉదాహరణలో పరపదాది నకారం నాదమై పూర్వ పదాంత టకారం శ్వాసవర్ణమైనప్పటికి 'చెరుగ్గడ'లో లాగ నాద సమీ కరణం జరగటం లేదు. 'పాట్నాకురాదు' అని మాత్రమె ఉంటుంది.

*పొడ్నాకురాదు' అని కాదు. అంటే శ్వాసనాద సమీకరణాలు సవర్ణ వర్ణాల మధ్య మాత్రమె విలోమంగా సాధ్యమౌతాయి.

హస్వవిసూ
నూనె+డబ్బా——→
నూన్+డబ్బా→'నూన్డబ్బా'

ఈ ఉదాహరణలో పూర్వపదాంతనకారం. పరపదాది మూర్ధన్య డకారాన్ననుసరించి మూర్ధన్యవర్ణంగా మారింది. ఇట్లాగే 'పొట్నాకురాదు' అనే ఉదాహరణలో పరపదాది నకారం పూర్వ పదాంత టకారాన్ననుసరించి మూర్ధన్యాను నాసికమైంది. దీన్నిబట్టి 'న్-ల్-ర్' వర్ణాలుమూర్ధన్యవర్ణాలకు పూర్వమందున్నా పరమంథున్నా మూర్ధన్యాలవుతయ్యని తేలింది. అంటే మూర్ధన్య సమీకరణం (మూ॥స) అనులోమం (Progressive) గానూ, విలోమంగానూ జరుగుతుంది. మరొక ఉదాహరణ చూద్దాం:

హస్వవిసూ
వాడి+ని——→
మూ॥స
వాడ్+ని——→
ణకార సమీకరణం
వాడ్+ణి——————→
వాణ్+ణి→'వాణ్ణి'

హల్మధ్యస్వరలోప వికల్ప సూత్రం తర్వాత 'మూర్ధన్య సమీకరణ, ణకార సమీకరణ సూత్రాలు ప్రవర్తిల్లి 'వాణ్ణి' అనే రూపం సాధ్యమౌతుంది. వికల్పసూత్రాల ప్రవర్తన భాషా వ్యవహర్త

మీద ఆధారపడి ఉంటుంది. వ్యవహర్త 'హస్వవిసూ'ను ఉపయోగించవచ్చు. ఉపయోగించకపోనూవచ్చు. ఉపయోగించక పోవటంవల్ల 'వాడి-ని' అనే రూపం, ఉపయోగించటం వల్ల 'వాణ్ణి' అనే రూపం వస్తుంది. అయితే కింది ఉదాహరణలో ఈ విధంగా కుదరదు:

హస్వనిసూ

వాడు+ళు——————→

ళకార సమీకరణం

వాడ్+ళు——————→

వాళ్+ళు→'వాళ్ళు'

నిత్యసూత్రాలను భాషావ్యవహర్త తప్పక ప్రయోగిస్తాడు. వై ఉదాహరణలో స్వరం నిత్యంగా లోపించి ళకార సమీకరణ సూత్రం ప్రవర్తిల్లి 'వాళ్ళు' అనే రూపం సాధ్యం, కాబట్టి '*వాడు-లు' అనే అసమ్మతి రూపం అసలుండదు, రాదు.

'వాణ్ణి, నూన్డబ్బా' అనే రూపాల సాధన విషయంలో గమనించాల్సిన విషయం మరొకటుంది. డకారం పరపదాదిన ఉన్నప్పుడు 'ణకార సమీకరణానికి' లొంగదు. అట్లాగే 'వాళ్ళు, పాల్డబ్బా' అనే ఉదాహరణల్ని చూస్తే, పరపదాదిన ఉన్న డకారం 'ళకార సమీకరణానికి' లొంగదని గమనించవచ్చు. అంటే డకారం పూర్వపదాంతంలో ఉన్నప్పుడు మాత్రమే, పరపదాదిన ఉన్న మూర్ధన్యానునాసికానికి గాని మూర్ధన్య ళకారానికి గాని లొంగుతుందని స్పష్టమౌతుంది. శ్వాసనాద సమీకరణాల లాగ ఇక్కడ కూడా విలోమ సమీకరణం మాత్రమే జరుగుతుంది.

హ్రస్వస్వరమేదైనా, వై ఉదాహరణ లాధారంగా కింది పట్టికలో సూచించిన వర్ణ పరిసరాల్లో వికల్పంగా లోపిస్తుంది.

C_1 \ C_2 →	కగ	చజ	టడ	తద	నలర	పబ	మ
కగ	+						
చజ		+		Δ			
టడ			+	Δ	o		
తద		(+)	.	+			
నలర		Δ	o	Δ	Δ		
పబ				Δ		+	Δ
మ							Δ

C 1 అంటే పూర్వపదాంత వ్యంజనమనీ, C 2 అంటే పర పదాది వ్యంజనమనీ అర్థం. పై పట్టికలో Δ గుర్తులున్న పరిసరాల్లో హ్రస్వస్వరాలు వికల్పంగా లోపిస్తాయి. + గుర్తులున్న చోట హ్రస్వ స్వర లోపం తర్వాత శ్వాసనాద సమీకరణాలు జరుగుతై. o గుర్తు లున్నచోట మూర్ధన్య సమీకరణం మాత్రమే జరుగుతుంది. అదీగాక పూర్వపదాంత మూర్ధన్య వ్యంజనం ద్విర్తుకం గాని, సంయుక్తం గాని కావచ్చు. (+) గుర్తున్నచోట 'తద'లు 'చజ'లుగా మారతై. 'తద-చజ, నలర-టడ'లలో వర్ణవ్యత్యయం జరిగినా స్వరం లోపిస్తుంది.

ఇక రెండు స్వరాలని లోపింప జెయ్యటానికి వీలున్న పద సముదాయాల్లో ఏం జరుగుతుందో చూద్దాం. 'రేపు+బడి+లేదు' వంటి (ప్రత్యయం లేని) ఉదాహరణల్లో పూర్వపర సంధులు రెండూ

వికల్ప సూత్రం ప్రవర్తిల్లటంవల్ల మాత్రమే జరుగుతాయి. అందువల్ల ఏ సంధీ జరగని 'రేపు-బడి-లేదు' అనే రూపం, పూర్వసంధి జరిగిన 'రేబ్బడిలేదు' అనే రూపం, పరసంధి మాత్రమే జరిగిన 'రేపు బళ్లేదు' అనే రూపం, పూర్వ పరసంధులు రెండూ జరిగిన 'రేబ్బళ్లేదు' అనే రూపం - అన్నీ వ్యాకరణ సమ్మతమైన రూపాలే. కాని 'వాడు+ళ+డబ్బు' వంటి ఏకవర్ణ ప్రత్యయ సహిత పదసముదాయాల్లో కూడా పై ఉదాహరణలో లాగా పూర్వ పర సంధుల్లో ఏదైనా జరగొచ్చు. లేదూ రెండూ జరగొచ్చు. పరసంధి జరిగితే *'వాడుల్డబ్బు' వంటి అసాధు రూపాలు వస్తై. ఇటువంటి చోట్ల నిత్య సూత్రం వల్ల లోపించే స్వరం ముందుగా లోపిస్తుందని చెబితే, వ్యాకరణ సమ్మత రూపాలు మాత్రమే సాధించబడతై. నిత్యసూత్రం వల్ల 'డ్-ళ్' మధ్య ఉకారం నిత్యంగా లోపించి, ళకార సమీకరణ సూత్రం కూడా ప్రవర్తిల్లి 'వాళ్ళ డబ్బు' అనే వ్యాకరణ సమ్మత రూపం మాత్రమే వస్తుంది. అంటే ఒక పద సముదాయంలో ఒక స్వరాన్ని నిత్య సూత్రం వల్లా, రెండో స్వరాన్ని వికల్ప సూత్రం వల్లా లోపింప చెయ్యాల్సి ఉంటే నిత్యసూత్రమే వికల్ప సూత్రం కన్నా ముందు ప్రవర్తిల్లుతుందని చెప్పుకోవాలి. ఆ తర్వాత వికల్ప సూత్రం ప్రవర్తిల్లటానికి కావాల్సిన వర్ణ పరిసరాలుండవు.

ఒక పద సముదాయంలో రెండు స్వరాలనీ వికల్ప సూత్రం వల్ల లోపింపజెయ్యాల్సి ఉంటే ఏ స్వరలోపం జరగాలనేది మరో ప్రశ్న. 'మాట-లు-రావు' అనే ఉదాహరణకు, ఆ రూపంతో పాటు మాట్లురావు, మాటల్రావు' అనే మరి రెండు రూపాలున్నై. కానీ 'మాటల్రావు' అనే రూపానికే వ్యవహారిక వ్యాప్తి ఎక్కువ. సహజ వర్గాని (natural class)కి చెందిన వర్ణాల మధ్య ఒక స్వరం, వివిధ

వర్గాల (different classes)కు చెందిన వర్ణాల మధ్య ఒక స్వరం, ఒక పద సముదాయంలో లోపించడానికి వీలుంటే, సహజ వర్గానికి చెందిన వర్ణాల మధ్య ఉన్న స్వరమే ముందుగా లోపిస్తుంది. పై ఉదాహరణలో పూర్వసంధి మూర్ధన్య దంత మూలీయ వర్ణాల పరిసరంలోనూ, పరసంధి దంతమూలీయ వర్ణ పరిసరాల్లోనూ జరుగు తాయి. దంత మూలీయ వర్ణాల మధ్య జరిగే పరసంధి బలీయం కాబట్టి అదే జరుగుతుంది. అట్లా జరగటం వల్ల వచ్చే 'మాటల్రావు' అనే రూపానికి 'వ్యవహారిక వ్యాప్తి' ఎక్కువగా ఉంది.

అయితే 'వాడి+ని+లాక్కో' అనే ఉదాహరణపై ప్రతి పాదనకు అపవాదంగా కనబడుతుంది. 'వాణ్ణి లాక్కో, వాడ్నిలాక్కో' అనే రెండు సాధు రూపాల్లోనూ, 'వాణ్ణి లాక్కో'కే వ్యవ హారిక వ్యాప్తి ఎక్కువ అయినప్పుడు 'మూర్ధన్య వర్ణ పరిసరంలో' జరిగే వికల్ప సంధికన్నా 'మూర్ధన్యేతరవర్ణ' పరిసరంలో జరిగే వికల్పసంధి బలీయం అన్న నియమం చెల్లదనవచ్చు. కాని మూర్ధన్య వర్ణ ఘటితమైనప్పటికీ, వ్యంజన సమీకరణం జరగటానికి వీలున్న పరిసరాల్లో జరిగే సంధి బలీయమని చెప్పవచ్చు. ఇక్కడ 'బలీయా'ని కర్థం పరస్వర లోపం జరగదనీ కాదు, జరగటం వల్ల అసాధు రూపాలు వస్తాయనీ గాదు. 'వ్యనహారిక వ్యాప్తి ఎక్కువ' అనే అర్థం మాత్రమే.

'అతని-ని-లాక్కో' అనే ఉదాహరణలో గూడా 'హస్వవిసూ' వల్ల పూర్వ పర సంధుల్లో ఏదైనా జరగొచ్చు. కాని 'అతన్నిలాక్కో' అనే పూర్వసంధి జరిగిన రూపానికి వ్యవహారిక వ్యాప్తి అధికంగా ఉంది. స్థానకరణ ప్రయత్న భేదాల్లేని వర్ణాల మధ్య జరిగే సంధి,

ఆ భేదాలున్న వర్ణాల మధ్య జరిగే సంధికన్నా బలీయం. కింది ఉదాహరణలు చూద్దాం :

(1) (a) కోటు+లు+లేవు→కోట్లు లేవు
(b) కోట+లు+లేవు→కోటల్లేవు

రామారావుగారు (1970) సంధిని గురించి దిఙ్మాత్రంగా చర్చిస్తూ, మొదటి ఉదాహరణలో పూర్వసంధి బలీయం, రెండో ఉదాహరణలో పరసంధి బలీయం అంటారు. మొదటి ఉదాహరణలో పూర్వ స్వరలోపం నిత్య సూత్రం వల్లా, రెండో ఉదాహరణలో పర స్వర లోపం వికల్ప సూత్రం వల్లా జరుగుతుంది. వికల్పత్వం పర సంధి కవకాశ మిస్తుందని ఆయన అంటారు. కాని 'పను+లు+లేవు' అనే ఉదాహరణలో రెండచ్చులూ వికల్ప సూత్రం వల్లే లోపిస్తాయి. మొదటి స్వరలోపం వల్ల 'పన్లులేవు' అనీ, రెండోస్వరలోపం వల్ల 'పనుల్లేవు' అనీ సాధురూపాలు వస్తాయి. రామారావుగారి ప్రతిపాదన ప్రకారం 'వికల్పత్వం' పరసంధికే అవకాశమిస్తే, 'పన్లులేవు' అనే పూర్వసంధి జరిగిన సాధురూపం గతేమిటి? ఆయన ప్రతిపాదించిన సూత్రం సాధు రూపాలన్నింటినీ సాధించలేదు. అది 'అవ్యాప్తి (weak)' సూత్రమౌతుంది. అంటే వ్యాకరణ సమ్మత రూపాల నన్నిటిని సాధించ లేని సూత్రమన్న మాట. కాబట్టి ఆయన ప్రతిపాదన కూడా సరికాదు.

'హస్వవిసూ'కి మరికొన్ని అపవాదాలు కనబడతై. 'చెప్పుతాను' మాత్రమే గాక 'చెబుతాను, చెపుతాను, చెప్తాను' అనే మూడు రూపాలూ సాధువులే. కాని 'తిప్పుతాను, తప్పుతాను' మొదలైనవే సాధురూపాలు. 'తిప్తాను, తప్తాను' వంటివి అసాధురూపాలు. ఇలాగే

'వెళ్తుంది' వ్యాకరణ సమ్మతరూపంగాని 'కుళ్తుంది' కాదు. వై వాటి లాగే 'తన్నుతాను, తంతాను' సమ్మత రూపాలు కాగా 'పన్నుతాను, *పంతాను'ల్లో '*పంతాను' అసమ్మతరూపం. ఈ ఉదాహరణలో 'చెప్పు, వెళ్లు, తన్ను' క్రియల వ్యవహారిక వ్యాప్తి, 'తిప్పు, కుళ్లు, పన్ను' క్రియల వ్యవహారిక వ్యాప్తికన్నా చాలా ఎక్కువ. ఇందువల్ల 'చెప్తాను, వెళ్తాను, తంతాను' అనే వికల్పరూపాలు సాధువులు. తక్కిన క్రియల వ్యవహారిక వ్యాప్తి తక్కువ గాబట్టి వికల్పరూపాలు సాధ్యంగావు. 'హస్వవిసూ' విధుల్లో పేర్కొన్నట్టు పూర్వ వర్ణం అద్విరుక్తం కాకపోయినా 'వ్యవహారిక వ్యాప్తి'వల్ల హ్రస్వస్వరలోపం కొన్ని క్రియల్లో జరిగింది.

ఇక 'బావ వెళ్తాడు' అనే విసంధి రూపం సాధువు. 'బావెళ్తాడు' కూడా సమ్మత రూపమే. కాని 'హస్వవిసూ' వల్ల హ్రస్వస్వరలోపం జరగ్గా వచ్చే '*బావ్వెళ్తాడు' అనే ద్విరుక్తవకార ఘటిత రూపం వ్యాకరణ సమ్మతం కాదు. ఇటువంటి పరిసరాల్లో 'వె'లో వకారం లోపించి, ఎకారం మిగిలి, 'స్వరపరిసర స్వరలోప' సూత్రంవల్ల అకారం లోపించి 'బావెళ్తాడు' అనే సాధు రూపం సిద్ధిస్తుంది.

ఈ వ్యాసంలో హల్లుల మధ్య లోపించే స్వరాల్ని గురించి చర్చించబడినప్పటికీ ఫలిత రూపాలను ధ్వని విధేయలిపి (Phonetic Script)లో రాయకపోవటం సవరించరాని లోపం. తెలుగులో హల్లుల మధ్య హ్రస్వస్వరాలు నిత్యంగానూ, వికల్పంగానూ లోపిస్తాయనీ, ఆ వర్ణ పరిసరాలు వేరువేరనీ చెప్పబడింది. విల్కిన్సన్ ప్రతిపాదించిన 'ధ్వనివిధి' అనవసరం, అసహజం అనీ, రామారావు గారు పేర్కొన్న 'వికల్పత్వం పర్యవసాధి కవకాశమిస్తుందన్న' ప్రతి

పొదన సరికాదని చెప్పబడింది. వికల్ప సంధిలోనే మూర్ధన్య వ్యంజన వర్ణ ఘటిత స్వరలోపంకన్నా సవర్గ వ్యంజనాల మధ్య స్వరలోపం బలీయమనీ పేర్కొనబడింది. దీనికున్న మరికొన్ని అపవాదాలకు కారణం 'వ్యవహారిక వ్యాప్తి' అని చెప్పబడింది.

గ్రంథసూచి

1. కెలీ, జెరాల్డ్. 1963. : 'Vowel Phonemes and External Vocalic Sandhi in Telugu' JAOS. Vol. 83. No. 1.

2. కృష్ణమూర్తి, భద్రిరాజు. 1953 : 'Sandhi in Modern Colloquial Telugu' IL 17. pp, 178-88.

3. రామచంద్రరావు, సి. 1975 : 'తెలుగు బహువచనం'. తెలుగు-5 (1) తెలుగు అకాడమి, హైదరాబాదు.

4. రామారావు, సి. 1970 : 'తెలుగులో బహువచన రూప నిష్పత్తి' భారతి, జూన్, 1970.

5. విల్కిన్సన్, R.W. 1974 : A Phonetic Constraint on Syncope rule in Telugu.' Language 50. pp. 578-97.